


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 2 | డిసెంబర్ | 2024 | పేజీలు : 20


# ములుగు జిల్లాలో పేలిన తూటా



- ఎదురు కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి
- లొంగిపొమ్మని హెచ్చరించిన పోలీసులపై కాల్పులు
- ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల మృతి
- జిల్లా ఎస్పీ శబరిష్ వెల్లడి



ఏటూరునాగారం/ ములుగు, డిసెంబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య): పూలకొమ్ము అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు తనిఖీలు చేపడుతుండగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారని జిల్లా ఎస్పీ శబరిష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు కాలనీ లో ఇద్దరు అమాయక ఆదివాసులు రమేష్, అర్జున్ లను మావోయిస్టులు హత్య చేసిన తర్వాత ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ములుగు జిల్లా పోలీస్ బృందం మావోయిస్టు పిఎల్‌జిఏ వారోత్సవాల్లో భాగంగా పోలీసులు పెట్రోలింగ్ చేపట్టారు. ఆదివారం ఉదయం 6 గంటల 18 నిమిషాల సమయంలో పూల కొమ్మ అటవీ ప్రాంతంలో పోలీస్ బలగాలు

మిగతా 2లో..

## పది రోజుల్లోనే.. ప్రతీకారం

- పోలీసులు, మావోల కాల్పులతో దద్దరిల్లిన పోలుకమ్మ వాగు
- చిందిన మావోల నెత్తురు
- రక్తంతో తడిసిన ఇసుక
- పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిన బద్రు దళం
- మావోయిస్టులకు కోలుకోలేని ఎదురు దెబ్బ
- భారీ ఎన్ కౌంటర్ తో ఏజెన్సీలో అలజడి
- భయం నీడన రాష్ట్ర సరిహద్దు గ్రామాలు
- ఉయిక రమేష్ ల హత్యలకు ప్రతీకారం
- పక్కా ప్రణాళికతోనే ఎన్ కౌంటర్ భారీ స్కెచ్ వేసిన జిల్లా పోలీసులు



ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 1 (మేజర్ న్యూస్): రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ములుగు జిల్లాను నిఘా వ్యవస్థలోకి తీసుకొని వచ్చి అందరి ప్రశంసలను అందుకున్న ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ మావోయిస్టుల అణచివేతలో తనదైన శైలిలో మరోసారి ములుగు జిల్లా పోలీసుల సామర్థ్యాన్ని చాటిచెప్పారు. ఇటీవల కాలంలో మావోయిస్టులు ఇన్ ఫార్మర్ నెపంతో ఇద్దరు ఆదివాసులను క్రూరంగా హత్య చేశారు. ముమ్మర గస్తి నేపథ్యంలో మావోయిస్టులు

మిగతా 2లో..

## చిన్న కాళేశ్వరం పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు



2లో

## పోలీస్ యూనిఫారాన్ని ధరిస్తున్నందుకు మనమందరం గర్వపడాలి

- ప్రజలకు ప్రత్యేకంగా సేవలు అందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యం
- విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు ,సహనంతో విధులు నిర్వహించాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2లో



# ములుగు జిల్లాలో పేలిన తూటా

మొదటి పేజీ తరువాయి..

పెట్రోలింగ్ చేస్తుండగా సుమారు 12 నుండి 13 మంది నిషేధిత సిపిఐ మావోయిస్టులు ఆలివ్ గ్రీన్ దుస్తులు ధరించి పోలీసులను చూసి వారి వద్ద ఉన్న మారణాయుధాలతో పోలీసులు చంపాలని ఉద్దేశంతో కాల్పులు ప్రారంభించగా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ వారిని లొంగిపొమ్మని పదేపదే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మావోయిస్టులు వినకుండా కాల్పులు జరుపుతుండగా పోలీస్ వారు తమ ఆత్మ రక్షణలో భాగంగా ఎదురు కాల్పులు జరిపారు. కొంత సమయం తర్వాత సంఘటన స్థలంలో పరిశీలించగా ఏడుగురు సిపిఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ క్యాడర్కు చెందిన జెడ్ ఎమ్ డబ్ల్యు పి వి సి రాష్ట్ర కమిటీ సభ్యులు కురుసం మంగు అలియాస్ బద్రు అలియాస్ పాపన్న, జిల్లా కమిటీ సభ్యులు ఈగోలపు మల్లయ్య అలియాస్ కోటి, ఏరియా కమిటీ సభ్యురాలు జమున, ఏరియా





కమిటీ సభ్యులు కరుణాకర్ లుగా గుర్తించామని, మృతి చెందిన మిగతా ముగ్గురు పార్టీ సభ్యులను గుర్తించాల్సి ఉందని తెలిపారు. సంఘటన స్థలంలో రెండు ఏకే 47, ఒక జీ3, ఒక ఇన్సాస్, 303 రైఫిల్, సింగిల్ తపంచ, కొన్ని కిట్ బ్యాగులు, విప్లవ సాహిత్యం సంఘటనస్థలలో పోలీసులు స్వాధీనం చేసుకోగా పారిపోయిన మిగతా మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోవాలని ఎస్పీ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మావోయిస్టు లొంగిపోతే ప్రభుత్వపరంగా పునరావాసం కల్పించి అన్ని విధాలుగా వారికి సహకరిస్తామని తెలిపారు. ఈ సంఘటన పై ఏటూరునాగారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని, విచారణ కొనసాగిస్తున్నామని ఎస్పీ స్పష్టం చేశారు.



## పది రోజుల్లోనే.. ప్రతీకారం

మొదటి పేజీ తరువాయి..

పోలీస్ స్టేషన్ కు కూతబేటు దూరంలోనే ఇన్ ఫార్మర్ నెపంతో ఈనెల 21న అర్ధరాత్రి సమయంలో పెనుగోలు కాలనీలోని రమేష్, అతని సోదరుడు అర్జునులను హత్య చేశారు. కాగా మూడు రాష్ట్రాల పోలీసులు సరిహద్దుల్లో ముమ్మరంగా కూంబింగ్ చేస్తున్న సమయంలోనే మావోయిస్టులు పోలీసులకు సవాల్ విసిరి ఇన్ఫార్మర్ నెపంతో హత్యలు చేయడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఈ నేపథ్యంలో పది రోజుల్లోనే పోలీస్ బాస్ మావోయిస్టులపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు తమ పోలీస్ సిబ్బందిని, బలగాలను అప్రమత్తం చేస్తూ తనదైన శైలిలో దళం మొత్తం తుడుచుకుపోయేలా పక్క ప్లాన్ వేసినట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఏటూరు నాగారం మండలం చల్పాక అటవీ ప్రాంతంలో మావోయిస్టు సంచరిస్తున్నారని సమాచారం మేరకు పక్కా ప్రణాళికలతో పోలీస్ దళాలు ముందుకు సాగి చేసిన ఎన్కౌంటర్ తో పులకమ్మ వాగు మావోయిస్టుల నెత్తుటి దారులతో తడిసిపోయింది. ఈ ఎన్కౌంటర్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందగా వీరిలో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. మృతుల్లో ఇల్లందు నర్సంపేట కమాండర్ కురుసం మంగు అలియాస్ బద్రు అలియాస్ పాపన్నతో పాటు ఏటూరునాగారం మహాదేవపూర్ కార్యదర్శి గొల్లపు మల్లయ్య అలియాస్ మధు, ముసాకి దేవల్ అలియాస్ కరుణాకర్, మూసాకి జమున, పార్టీ దళ సభ్యులు జై సింగ్, కిషోర్, కామేష్ ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా జిల్లా సమీపంలో శనివారం రాత్రి జరిగిన ఎన్కౌంటర్ తో మావోయిస్టులకు కోలోపలేని ఎదురు దెబ్బ తగిలింది.

## చిన్న కాళేశ్వరం పనులను అడ్డుకున్న భూ నిర్వాసితులు



కాటారం, డిసెంబర్ 01, మేజర్ సూర్య న్యూస్: చిన్న కాళేశ్వరం పథకంలో భాగంగా మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 501 చేపడుతున్న పైప్ లైన్ పనులను భూ నిర్వాసితులు ఆదివారం అడ్డుకున్నారు.పైప్లైన్ పనుల కోసం భూములు కోల్పోయి నష్టపోయిన 8 మంది రైతులకు నష్టపరిహారం డబ్బులు రాలేదని పరిహారం వచ్చేవరకు పనులు నిలిపివేయాలని అధికారులతో వాగిత్వాదానికి దిగారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి నాయకుడు దుర్గం తిరుపతి రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతనే ప్రాజెక్టు పనులు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గజ్జల ధర్మయ్య, గజ్జల రాజయ్య, దుర్గం రాజేశం, సాంబమూర్తి తదితరులు పాల్గొనడం జరిగింది.

## పోలీస్ యూనిఫారాన్ని ధరిస్తున్నందుకు మనమందరం గర్వపడాలి

హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: పోలీస్ ఉద్యోగంలో చేరి ఖాకీ యూనిఫారాన్ని ధరిస్తునందుకు మనమందరం గర్వపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కానిస్టేబుల్ లకు సూచించారు. తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించేందుకు గాను నూతనంగా బాధ్యతలు చేపట్టిన 578 పోలీస్ కానిస్టేబుళ్ళతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం సమావేశమయ్యారు. ఇటీవల వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 376 మంది సివిల్ కానిస్టేబుళ్ళు ఇందులో పురుషులు 244 మంది కాగా, 123 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్ళు ఉన్నారు. శిక్షణ పూర్తి చేసిన వారిలో ఆర్మ్డు రిజర్వ్ విభాగానికి చెందిన మొత్తం 211 మందిలో 168 పరుషులు కాగా, 43 మంది మహిళ ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ సందర్భంగా 376 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ళకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లకు కేటాయిస్తు వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసారు. సెంట్రల్ జోన్ పరిధిలో 145 మంది కానిస్టేబుళ్ళు, వెస్ట్జోన్కు 119 మంది, ఈస్ట్ జోన్ పరిధిలో 68 కానిస్టేబుళ్ళు కాగా, మరో ఐదుగురు కానిస్టేబుళ్ళను ఇతర విభాగాలకు కేటాయించారు. నూతన



పోలీస్ కానిస్టేబుళ్ళను ఉద్దేశించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించే అవకాశం కేవలం పోలీసులకు మాత్రమే సాధ్యమని, ఈ పోలీస్ ఉద్యోగం ద్వారా ప్రజలకు మంచి చేయడం ద్వారా మీపై ప్రజలకు గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు, మీకు ఆత్మ సంతృప్తి కలుగుతుందని అన్నారు. మీరు నిర్వర్తించే విధులతో సమాజంలో భరోసా కలిగితే పోలీసుల కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని, విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినే కంగారు పడకుండా ఓర్పు, సహనంతో విధులు నిర్వహించాలని తెలిపారు. శాఖ పరమైన ఎలాంటి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకవస్తే వాటిని అధికారులు పరిష్కరిస్తారని పోలీస్ కమిషనర్ నూతన కానిస్టేబుళ్ళ కు తెలిపారు. సమావేశంలో అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏ.ఓ రామకృష్ణ, ఏసిపి అనంతయ్య, ఆర్.ఐలు స్పర్జన్రాజ్, శ్రీనివాస్, శ్రీధర్తో పాటు పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.



## కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శనం చేసుకున్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి



భీమదేవరపల్లి డిసెంబర్ 1 మేజర్ న్యూస్ : కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం నందు ఆదివారం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి వీరభద్రుడి దర్శనం చేసుకున్నారు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమదే వరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య , బొజ్జపూరి అశోక్ ముఖర్జీ , కేతిరి లక్ష్మారెడ్డి, సుదర్శన్ రెడ్డి, వల్లేపు మహేందర్, డబ్బా శంకర్ , కనకయ్య, వెంకటేష్ , చిదురాల స్వరూప, పూర్ణచందర్, ఆదరి రవి, నరేందర్ , గజ్జల రమేష్ , ఉసకోల ప్రకాష్ , జక్కుల అనిల్ , గజ్జల సురేష్, మాడుగుల సంపత్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



మంగపేట, డిశంబర్ 1, సూర్య (మేజర్ న్యూస్ ): ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా మంగపేట మండలంలోని విద్యార్థులకు ప్రజాపాలన పై వ్యాసరచన పోటీలు ఈ నెల 30న నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం రోజు మండల విద్యా వనరుల కేంద్రంలో బహుమతులు ప్రధాన చేసినట్టు మండల విద్యాశాఖ అధికారిని పి మేనక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని కమలాపురం రోసా మిస్టికా కాన్వెంట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు టీ త్రినిధి మొదటి బహుమతి, పి మన్విత రెండవ బహుమతి, బి శ్రీశ్లేష మూడో బహుమతి సాదించినట్టు తెలిపారు.

# నాణ్యమైన ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు , డిసెంబర్ 01, (సూర్య న్యూస్):పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా నాణ్యమైన పౌష్టికమైన ఆహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ లోని పెద్దాపురం మహాత్మ జ్యోతిరావు పూలే వసతి గృహం ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతు సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే చెప్పాలని పిల్లలతో కాసేపు ముచ్చటించారు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి,విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని,ఉపాధ్యాయులు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు అనంతరం డైనింగ్ హాల్ ను పరిశీలించి, విద్యార్థులకు పౌష్టికమైన ఆహారాన్ని అందజేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలకు పెద్ద పీట వేస్తుందని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.గురుకుల పాఠశాలకు అవసరమాకు మౌలిక సదుపాల







ఏర్పాటుకు తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి అవసరమైన నిధులు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు,గత ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోలేదని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కావాలనే గురుకుల పాఠశాలపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు.పెద్దపూర్ గ్రామంలో పాఠశాల భవన నిర్మాణ ఏర్పాటుకు స్థల పరిశీలన చేయడం జరిగిందని, త్వరలో పనులను ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే పాఠశాలకు సోలార్ వాటర్ హీటర్ ప్లాంట్ ను మంజూరు చేసామన్నారు., తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభిస్తుంది అని దీనికి సంబంధించిన డిపిఆర్ కూడా తయారు చేయడం జరిగింది అన్నారు.అన్ని వర్గాల పిల్లలు ఒకే దగ్గర ..ఒక కుటుంబంలగా చదువుకునేల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉండబోతున్నాయి అని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.గురుకుల పాఠశాలాల అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి పెట్టారని,పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళు లో కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి కాత్యాయని పూజలు



గణపురం డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆదివారం అమావాస్య సందర్భంగా భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సతీమణి కాత్యాయని వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కలెక్టర్ సతీమణి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. కాకతీయులు నిర్మించిన





గణపేశ్వరాలయం కోటగుళ్లు శిల్ప సంపద ఎంతో అద్భుతంగా ఉందని ఆమె ఈ సందర్భంగా అన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.






# ఆరోగ్యమే మహాభాగ్యం

## ఉత్సాహం గా 2 కె రన్

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: ఆరోగ్యమే మహాభాగ్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సంబరాల సందర్భంగా మొదటి రోజు జిల్లాలోని నెహ్రూ పార్క్ వద్ద నుంచి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం వరకు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కే రన్ ను ఈడీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు.అనంతరం నెహ్రూ పార్క్ నుండి కలెక్టరేట్ వరకు సాగిన 2 కె రన్ లో కలెక్టర్, డీసీపీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు, వాకర్స్, యువత ఉత్సాహం గా రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకే కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని, శ్రద్ధ వహించాలని, ఇలాంటి రన్స్ పెట్టడం వల్ల ముఖ్యంగా యువత, వయో వృద్ధులకు అత్యంత సహాయకరంగా ఉంటుందన్నారు . ప్రతీ ఒక్కరికి ఉదయం పూట నడక, రన్నింగ్ లాంటివి అవసరమని , ఈ 2కే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కలెక్టర్



ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, డీపిఓ రామారావు నాయక్, జనగామ ఏసీపీ పార్థసారథి, డీఈఓ రమేష్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు, యువత, వయోవృద్ధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం విద్యార్థులను, సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్1,మేజర్ న్యూస్ (సూర్య): నిరంతరం విద్యార్థులను, సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మహబూబాబాద్ పట్టణం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలురు, వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహం లోని డైనింగ్,హాల్ కిచెన్ షెడ్, స్టడీ రూమ్స్, టాయిలెట్స్ , పరిశీలించారు. నిరంతర విద్యుత్ సదుపాయం అదేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.భోజనం సిద్ధం చేసే నిత్యవసర వస్తువులను స్టోర్ రూమ్ లో జాగ్రత్తగా పరిశుభ్రంగా భద్రపరచాలని ,భోజనం సిద్ధం చేసే సిబ్బంది పరిశుభ్రత పరిరక్షణ పాటించాలని, సూచించారు.మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలన్నారు.వంటశాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సూచిస్తూ, నిరంతరం విద్యార్థులను, సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. వసతి గృహంలోని సీసీ కెమెరాల పనితీరులు పరిశీలించారు.రాత్రివేళలో విష క్రిమి కీటకాలు విషసర్పాలు, రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు,



## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ , డిసెంబర్ 01 ,మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రం లోని షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ కళాశాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహం లోని వివిధ వసతులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనశాల, తాగునీటి సౌకర్యం, శానిటరీ, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న దైనందిన భోజన సౌకర్యాలను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా





కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు సక్రమంగా అందే విధంగా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తాగునీటి సౌకర్యం సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ఫిల్టర్ పాయింటును ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ జిల్లా అధికారిణి శ్రీలత, గిరిజన సంక్షేమ అధికారి ప్రేమలత, వసతి గృహాల సంక్షేమ అధికారి కృష్ణ, హాస్టల్ వార్డెన్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలతో సృజనాత్మకత బయటికి వస్తుంది

దామెర సూర్య(మేజర్ న్యూస్) విద్యార్థులలో సృజనాత్మకత బయటికి రావాలంటే వ్యాసరచన పోటీలు, ఎంతో ఉపయోగపడతాయని ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీ హర్ష హై స్కూల్ లో దామెర మండల స్థాయి పునరుత్పాదక శక్తి వనరుల మీద మండల స్థాయి వ్యాసరచన పోటీలను ఉద్దేశించి ఎంఈఓ లకావత్ రాజేష్ కుమార్ పై విధంగా స్పందించారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి వ్యాస వ్యాసరచన పోటీలు దోహదపడతాయని ప్రభుత్వ పాఠశాలఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు గురుకుల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు అన్ని రంగాలలో ప్రభుత్వ ఫలాలను అందిపుచ్చుకునేందుకు ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల విద్యార్థులు మరియు ప్రభుత్వ, రెసిడెన్షియల్స్ పాఠశాలలవిద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు



పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా

### అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి

### 2కె రన్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్



వరంగల్ టౌన్, డిసెంబర్ 01, మేజర్ న్యూ సూర్య: సీఎం కప్ పోటీల్లో అధిక పతకాలు సాధించి జిల్లాను అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కానున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సంబరాలలో భాగంగా మొదటి రోజు డిసెంబరు ఒకటో తేదీన వరంగల్లోని కాశీబుగ్గ జంక్షన్ నుండి ఓ సిటి స్టేడియం వరకు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 2కె రన్ ను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. కాశిబుగ్గ జంక్షన్ నుండి ఓసిటి మైదానం వరకు సాగిన 2కె రన్ ర్యాలీలో కలెక్టర్, జిల్లా అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, క్రీడాకారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలో, 16 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో ఆయా కమిటీల ఆధ్వర్యంలో వివిధ క్రీడా అంశాల్లో సీఎం కప్ పోటీలు నిర్వహి స్తున్నట్లు, తెలిపారు. వరంగల్ జిల్లా నుండి ఈ పోటీల్లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఇటీవల ప్యారాలింపిక్స్ గేమ్స్ లో మన జిల్లాకు చెందిన జివాంజి దీప్తి అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించారని గుర్తు చేస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయితోపాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి సత్యవాణి, డిపిఆర్ఓ ఆయూబ్ అలీ, పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సెక్రెటరీ కైలాష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు వెంకన్న, సెక్రటరీ రఘువీర్, ధనరాజ్, కోచ్ లు, పిఈటీలు, క్రీడాకారులు, టీఎస్ ఎస్ కళాకారులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## నేడు నర్సింగ్ కాలేజ్ వర్చువల్ గా ప్రారంభం

### అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల

### విద్యార్థులకు ఆటల పోటీల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, డిసెంబర్ 01 ,మేజర్ న్యూస్ సూర్య: డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఈ నెల 2 వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా నర్సింగ్ కాలేజ్ లను ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జనగామ జిల్లా కు సంబందించి ఉదయం 11 గంటలకు నర్సింగ్ కాలేజ్ వర్చువల్ ప్రారంభ కార్యక్రమాన్ని మెడికల్ కాలేజ్ లో ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు .అన్ని మండలాలో ఎంఈఓల ఆధ్వర్యంలో ప్రభుత్వ , ప్రవేట్ స్కూల్స్ లలో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించాలిసిందిగా డీఈఓ ను ఆదేశించినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం

### జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల విజయ్ కుమార్



పరకాల, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: నాలుగవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘా జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం పరకాల పట్టణ తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పరకాల సమితి యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పరకాల సమితి అధ్యక్షులు ఆట సారంగపాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి జిల్లా సంఘ అధ్యక్షుడు నేరెళ్ల విజయకుమార్, జిల్లా సంఘ కోశాధికారి. మాడుగుల రాజమౌళి జిల్లా కోఆప్షన్ నెంబర్ సయ్యద్ నజీర్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడు దూడపాక మండల, పరకాల సమితి తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగులతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి జిల్లా సమస్యలతో కూడుకున్నదని ఈ సమస్యలన్నీ పరిష్క రించడం కోసం రాష్ట్ర సంఘానికి సైతం తీర్మానాలను పంపించి సమస్యలు పరిష్కరించుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పార్ట్ టైం స్వీపర్ల సమస్యలు,అటెండర్స్ గా కొనసాగుతు న్న ఉన్నత చదువుల వారికి పదోన్నతికి కృషి చేస్తామని చెప్పారు.హన్మకొండ జిల్లాలోని 12 మండలాలకు అంకుటిత దీక్షతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు . కార్యక్రమంలో పరకాల తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం పరకాల సమితి యూనిట్ ప్రధాన కార్యదర్శి కామరాజు అశోక్, గౌరవాధ్యక్షులు కొత్తపెల్లి సదయ్య, సభ్యులు పాల్గొన్నారు.


# ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

పర్వతగిరి ( డిసెంబర్ 1 )సూర్య న్యూస్: ప్రస్తుతం వాతావరణంలో మార్పులు ఉన్నందున, వర్షం వస్తే రైతుల ధాన్యం తడవకుండా ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం తురుకల సోమవారం, జమాల్ పురం, వడ్లకొండలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను, తురకల సోమారంలోని వినాయక రైస్ మిల్లును ఆదివా రం ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వడ్ల కొనుగోలు కేంద్రంలోని ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలంచి, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచి నిల్వ ఉన్న ధాన్యంపై కప్పాలని సూచించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. రైతులు కష్టపడి పండించిన ధాన్యంను ఎక్కడ కూడా దాళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకే అమ్ముకోవాలని రైతుల కు సూచించారు. రైతులు ధాన్యం విక్రయించే సమయంలో వ్యవసాయ అధికారులు జారీ చేస్తున్న టోకెన్లు, ధాన్యం తేమ శాతం, గన్నీ బ్యాగుల వివరాలు తెలుసుకున్నారు. ధాన్యాన్ని కేంద్రంలో నిల్వ ఉంచకుండా వెంటనే తూకం వేసి బిల్లులు చేయాలని



ఆదేశించారు. సన్న వడ్లను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ప్రభుత్వం ప్రత్యేకంగా ఇస్తున్న రూ.500 సబ్సిడీ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, డిటి లు పాల్గొన్నారు.





# విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట

### విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే వ్యాసరచన పోటీలు

### ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో కలెక్టర్ రాహుల్ శర్మ

### ఎమ్మెల్యే, గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 01 మేజర్ న్యూస్: ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తుందని పునరుత్పాతక ఇంధన వనరుల అంశంపై విద్యార్థినిలకు వ్యాచరచన పోటీలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు పునరుత్పాతక ఇంధన వనరుల అనే అంశాన్ని నిర్వహించామని తెలిపారు. ఆదివారం సుభాష్ కాలనీ, సింగరేణి కమ్యూనిటి హాల్లో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు విద్యార్థులకు ప్రశంషా పత్రాలను అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రత్యామ్నాయ ఇంధన వనరులు అనే అంశంపై నిర్వహించిన వ్యాచరచన పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వం అమలు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ. కార్యక్రమాలపై ప్రతి రోజు ఒక్కో శాఖ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈరోజు విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లో పునరుత్పాదక ఇందన వనరులు అనే అంశంపై విద్యార్థినులకు వ్యాచరచన నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రధమ ద్వితీయ స్థానాలు పొందిన విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించామని తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకత, ఆలోచన శక్తి అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో విద్యా శాఖకు సంవత్సర కాలంలో చేసిన ప్రభుత్వ చర్యలను తెలిపి వాటిని సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు. పాఠశాలలకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పన, ఉచిత విద్యుత్, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, పండిట్స్ పీఈటీలకు. పదోన్నతులు, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జిల్లాలో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పరచడం జరిగిందని అన్నారు. మండల విద్యా శాఖ అధికారి నియామకం గతంలో ముగ్గురు మాత్రమే ఉన్న మండల విద్యా శాఖ అధికారులు ఇప్పుడు ప్రతి మండలానికి ఒకరు చొప్పున 22 మండలాల్లో వీరిని నియమించడం జరిగిందన్నారు, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నియామకాల్లో భాగంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని అన్నారు.డీఎస్సీ –2024 కొత్త ఉపాధ్యాయులు నియామకాలు జరిగాయన్నారు .ఉచిత ఏకరూప దుస్తులు, విద్యార్థులకు రెండు జతలు ఉచిత ఏక రూపు దుస్తులు పంపిణీ చేశామన్నారు.ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పంపిణీలో భాగంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.వసతి గృహ విద్యార్థులకుడైట్ మరియు కాస్మెటిక్ చార్జీలు పెంపుదల లో భాగంగా డైట్ చార్జీలు గతంలో ఉన్న దానికంటే 40% అధికంగా పెంచడం జరిగిందని అన్నారు, కాస్మెటిక్స్ చార్జీలు గతంలో కంటే 250 శాతం పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఈఓ రాజేందర్, డిపిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





### రాయల నాగేశ్వర రావును

### మర్యాద పూర్వకంగా కలిసిన బొమ్మకంటి చంద్రమౌళి



పరకాల, డిసెంబర్ 01, సూర్య న్యూస్, పరకాల నియోజకవర్గ ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమాల అబ్జర్వర్ రాయల నాగేశ్వర్ రావును ఆదివారం ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, పట్టణ కాంగ్రెస్ నాయకులు బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యకు ఘన నివాళులు



పరకాల ,డిసెంబర్ 01, సూర్య న్యూస్: పరకాల మున్సిపల్ లోని 20 వార్డులో గాజుల యాదయ్య అనారోగ్యం తో మృతి చెందగా ఆదివారం పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ గాజుల యాదయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని

### ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు

### కేంద్రాలలోనే విక్రయించాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మార్కెట్ యార్డులో ఉన్న వరి కల్లాలను ఎమ్మెల్యే రేవూరి పరిశీలించారు. రైతులకు టార్పాలిన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొన్న రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ అవుతుందని, ధాన్యం నగదు తో పాటే బోనస్ 500 రూపాయలు అదనంగా ఇస్తున్నామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఏ గ్రేడ్కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17 శాతం మాయుచర్ ఉండాలి అని అన్నారు. కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# హెచ్ఐవీ, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: హెచ్ఐవీ, ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ , తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఎయిడ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎయిడ్స్ అవగాహన పోస్టర్స్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ అసురక్షిత లైంగిక సంపర్కం ద్వారా కలుషితమైన సూదులు సిరంజిల ద్వారా, కలుషితమైన రక్తాన్ని మరొక్కరికి ఎక్కించడం ద్వారా ,హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వస్తుందని తెలిపారు. వివిధ వ్యాధుల ద్వారా మరణించే వారి గణాంకాల ప్రకారం కన్న ఎయిడ్స్ వ్యాధి వల్ల మరణించే వారి సంఖ్య చాలా తక్కువని తెలిపారు . ప్రజలలో వైద్య ఆరోగ్యశాఖ, ఎన్జీవోలు కీలకమైన సేవ లందిస్తున్నారని, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ఎయిడ్స్ పై చర్చించుకోని అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రజలలో చైతన్యం కలిగితే ఎయిడ్స్ దినోత్సవం జరుపుకోనే అవసరమే ఉండదని ఆకాంక్షించారు. డాక్టర్ బి. సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న ఎయిడ్స్ సేవలపై ప్రగతి నివేదిక వివరించారు. ఈ సంవత్సరం కలెక్టివ్ యాక్షన్ సస్టీన్, ఎక్సెలరేట్ హెచ్ఐవి ప్రోగ్రెస్‘ నినాదమును తెలుపుతూ జిల్లాలో ఐసిటిసి కేంద్రాలు మూడు తల్లి నుండి హెచ్ఐవి పిల్లలకు సోకకుండా చేసే కేంద్రము ఒకటి ,ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎయిడ్స్ పై అవగాహన నిర్ధారణ చేయబడునని తెలిపారు.ఏఆర్టీ కేంద్రం, లింకు ఏఆర్టి కేంద్రాలు, సపోర్ట్ కేంద్రాలు ద్వారా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రక్తనిధి కేంద్రాలు మూడు పనిచేస్తున్నాయని 2023 24 సంవత్సరములలో 31, 688 వ్యక్తులకు హెచ్ఐవి రక్త పరీక్షలు చేయగా 493 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగినది , 13022మందికి గర్భిణీ స్త్రీలకు హెచ్ఐవి రక్త పరీక్షలు చేయగా ఏడుగురికి హెచ్ఐవి ఉన్నట్లు నిర్ధారించామని తెలిపారు. ఏప్రిల్ 2024 నుండి అక్టోబర్ 2024 వరకు




19,900 మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించగా 262 మందికి హెచ్ఐవి ఉన్నట్టుగా నిర్ధారించడం జరిగినదని ,గర్భిణీ స్త్రీలకు 11,210 మందికి హెచ్ఐవి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం అయినదని చెప్పారు. జిల్లాలోని ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ లలో డాక్టర్లకు హెచ్ఐవి టెస్టింగ్, హెచ్ఐవి ప్రాముఖ్యత గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగినదని, జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవ సంస్థ సహకారముతో హెచ్ఐవి పాజిటివ్ కలిగిన వ్యక్తులకు 10 కిలోల బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు.కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులకు హెచ్ఐవి , టిబి ,బ్లడ్ డొనేషన్ పై అవగాహన నిర్వహించి వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆహ్వానితులు ఎయిడ్స్ పై



ప్రసంగించి, అందరూ ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరము ఎయిడ్స్ నిర్మూలన కార్యక్రమంలో ఉన్నతమైన సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు. కార్యక్రమములో ఎంజీఎం సూపరిడెంట్ డాక్టర్ కిషోర్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్ ,డాక్టర్ మోహన్ సింగ్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ సూర్య ప్రకాష్ ,ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ అన్వర్, డాక్టర్ విజయ చందర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఎయిడ్స్ జిల్లా కోఆర్డినేటర్ మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ , ఎన్జీవోస్ సర్వోదయ శాంత రాజు, ఆర్డిఎంఎం ఈశ్వర్, మేరీ విజయ, మైగ్రేడ్స్ గోవర్ధన్, డిఆర్పి ముస్తాక్, ట్రాక్టర్స్ నవ్య , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఎన్సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికైన డిస్నీల్యాండ్ విద్యార్థి

దామెర సూర్య(మేజర్ న్యూస్) గత రెండు రోజుల నుండి హనుమకొండ జిల్లా స్థాయి 52వ బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన(సైన్స్ ఫెయిర్) లో దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల ఎగ్జిబిట్ ఓపెన్ వెల్ ఆర్గానిక్ ఫామ్ అనే అంశంపై జిల్లా స్థాయిలో మాలోత్ నితిన్ నాయక్ 8వ తరగతి ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపిక అయ్యారు.జిల్లాస్థాయిలో తోట శివకేశవ 8వ తరగతి ఈజీ లోడ్ క్యారియర్ ఫర్ లేబర్ అనే అంశంపై ప్రదర్శించిన ఎగ్జిబిట్ మూడోస్థానం మరియు గట్టు అనన్య రెడ్డి 8వ తరగతి ట్యూన్ మాస్ డాంపింగ్ టెక్నాలజీ అంశంపై జిల్లా స్థాయిలో మూడవ స్థానం సాధించడంపట్ల పాఠశాల ముఖ్య





సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, కరస్పాండెంట్ బాలుగు శోభారాణి, డైరెక్టర్లు దయ్యాల రాకేష్ భాను,దయ్యాల దినేష్ చందర్ హర్షం వ్యక్తం చేశారు.జిల్లాస్థాయిలో ప్రథమ,తృతీయ స్థానాలు పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య,జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి మరియు జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందుకున్నారు. ఇందుకు కృషి చేసిన గైడ్ టీచర్స్ శివాజీ, మధు,రాజిరెడ్డి,ప్రసాద్, సురేష్ బాబు,రవికుమార్,జయలక్ష్మి,భవ్య మరియు నాగశ్రీనిపాఠశాల యజమాన్యం అభినందించారు.

# సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహోత్సవ

### అహ్వాన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య, పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వావి దేవస్థానంలలో ఈనెల 6 నుండి 12 వరకు జరగనున్న శ్రీ సుబ్రహ్మణ్య షష్టి జాతర కళ్యాణ మహో త్సవ అహ్వాన పోస్టర్ ను ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, కొలుగూరి రాజేశ్వర్ రావు , రవి తదితరులు పాల్గొన్నారు.






## 2కె రన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: డిసెంబర్ 1 నుండి 9 వరకు నిర్వహించే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు భాగంగా ఆదివారం జె ఎన్ ఎస్ స్టేడియం లో 2కె రన్ ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తో కలిసి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగావరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది ప్రజా పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కా ర్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించేందుకు ఈ విజయో త్సవ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి, అభివృద్ధి కీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాలు అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ తొమ్మిది రోజుల నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఆదివారం 2కె రన్ ప్రారంభించడం ద్వారా క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుం దన్నారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలను కూడా విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డిఎస్డిఓ అశోక్, డి.బ్ల్యూ.ఓ. జయంతి క్రీడాధికారు లు తదితరులు పాల్గొన్నారు.



# ఆదాయంతో పాటు ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ముఖ్యం

## నేడు క్రీడలకు అధిక ప్రాధాన్యత

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 1 (మేజర్ న్యూస్): నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదాయంతో పాటు ఆరోగ్యం సైతం చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు పొంది డబ్బు సంపాదించడమే ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సూచించారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, విద్యార్థులు, యువకులతో కలిసి 2 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయోత్సవాల కార్యక్రమాలను తొమ్మిది రోజులపాటు శాఖల వారీగా నిర్వహించడం జరుగుతుందని, ఆయా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఎంత ఎదిగిన ప్రతి రోజు 24 గంటల సమయంలో ప్రతిరోజు ఉదయం గంటపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం ఒక గంట పాటు ఆరోగ్య సూత్రాలను పాటించాలని సూచించారు. చిన్నతనం నుండే ఆరోగ్య సూత్రాలను పాటిస్తే వయసు పెరిగిన కొద్ది ఇలాంటి ఇబ్బందులు ఉండవని, వయస్సు పెరిగిన ప్రతి ఒక్కరిలో కొన్ని అవయవాలు ఆ వ్యక్తికి సహకరించవని అన్నారు. జీవితం అనేది ఒకేసారి ఉంటుందని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ వ్యాయామం చేయాలని సూచించారు. టూ కే రన్ విజయవంతం చేసిన అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై మండల స్థాయిలో ఈ నెల 27 వరకు వ్యాసరచన పోటీలు నిర్వహించి మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 30 వ తేదీన జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగిందనీ, ఈ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన ఎం హర్షిత జడ్పిహెచ్ఎస్ పస్రా, రెండవ స్థానం సాధించిన ఎస్ హర్ష తేజ జడ్పీహెచ్ఎస్





వెంకటాపూర్, మూడవ స్థానం సాధించిన ఎం ఉమారాణి కేజీబీవీ తాడ్వాయిలను రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ములుగు మండల స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, 2కె రన్ లో విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డిపిఓ దేవరాజ్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, మండల విద్యాధికారి సామల శ్రీనివాసులు, ఎంపీడీవో రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## యువత సరియైన మార్గాన్ని ఎంచుకొని లక్ష్యంవైపు సాగాలి




### ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు

వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ ఏడ్స్ దినోత్సవ సందర్భంగా ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుండి ఎంజిఎం ఐఎంఎ హాల్ వరకు ఎ.వి.వి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వినూత్న రీతిలో 'సరియైన మార్గం ఎంచుకొని: నా ఆరోగ్యం నా హక్కు' అనే థీముపై మాస్కులు ధరించి 87 ఫీట్ల రెడ్ రిబ్బన్ తో ప్రజలను ఆకర్షించారు. వరంగల్ జిల్లా గౌరవ కలెక్టర్ శ్రీమతి సత్య శారద, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సాంబశివరావు, ఇతర అధికారులు హెచ్ఐవి పై ఉత్తమ సేవలు అందించినందుకు ప్రశంసాపత్రంతో కోడిమాల శ్రీనివాసరావును అభినందించారు. ఈ సందర్భంగా కోడి మాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హెచ్ఐవి వైరస్ చాప కింద నీరులా ఉధృతంగా వ్యాప్తి చెందుతున్నదని గత సంవత్సరం తెలంగాణలోనే 11 వేల పైగా కొత్త హెచ్ఐవి పాజిటివ్ కేసులు నమోదయ్యాయని ఇది చాలా ప్రమాదకరమైన విషయమని యువత దీని బారిన పడవద్దని ఉన్నత లక్ష్యం, ఆరోగ్యం వైపు శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు. హెచ్ఐవి పై ప్రజలకు క్షేత్రస్థాయి స్థాయిలో అవగాహన కల్పించవలసిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్లు పవన్ కళ్యాణ్ ,ఎస్ రాజేష్, శివరాజ్, ఫయాజ్, దేవి శ్రీ ప్రసాద్ , మాన్విత, నవ్య శ్రీ, మిన్ను, స్వాతి, చిరంజీవి, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనను సందర్శించిన కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్1,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ మోడల్ స్కూల్ మహబూబాబాద్ పట్టణంలో జరుగుతున్న జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన-24-25, జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన 23-24, కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించారు.ఆదివారం జరుగుతున్న కార్యక్రమంలో ఈ రోజు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆయన తిలకించారు.ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు ఉన్నారు.



# దేశ భవిష్యత్తుకు కర్మాగారాలు గురుకులాలు

### ఆహారంలో నాన్యత ప్రమాణాలు పాటించాలి

### విద్యార్థులకు కాస్మోటిక్స్, దుప్పట్లు అందజేయాలి

### గురుకులబాట కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి



ములుగు రూరల్, డిసెంబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య) : గురుకులాలు దేశ భవిశ్యత్తుకు కర్మాగారాలని, అందులో విద్యార్థులను మానసికంగా, శారీరకంగా ధృడంగా తయారు చేయాలని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్ చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దమ్మ రమేష్, రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డిలతో ఆమె గురుకులాల బాటపట్టారు. ములుగు మండలం జాకారం సోషల్ వెల్ఫేర్ ను, మండల కేంద్రానికి సమీపంలోని బండారుపల్లి రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. గురుకులాల్లో విద్యార్థుల సమస్యలను, ప్రభుత్వం అందిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. గురుకులాల్లో పారిశుధ్యం లోపించిందని, పారిశుద్యం సరిగా నిర్వహించాలని ఆమె సూచించారు. నీరు



నిలిచిన అపరిశుభ్రంగా ఉన్నచోట పార్టీ నాయకులతోకలిసి ఆమె బ్లీచింగ్ పౌడర్ చల్లారు. పారిశుద్యం లోపిస్తే విద్యార్థులు రోగాల బారిన పడుతారని పరిశుభ్రత పాటించేలా చూడాలని గురుకులా ప్రిన్సిపాల్ లకు సూచించారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు కస్మోటిక్స్, దుప్పట్లు అందడం లేదని తెలపడం చాలా బాధాకరమని, విద్యార్థులను ప్రభుత్వం తమ కన్నా బిడ్డల్లా చూసుకోవాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్న విషయాన్ని ప్రభుత్వం మర్చిపోకూడదని, విద్యార్థులకు నాన్యమైన భోజనం అందించడం ప్రభుత్వ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. గురుకులాల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూసి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, గురుకులాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా విద్యార్థులు కేవలం విద్యపైనే శ్రద్ధ చూపే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని నాగజ్యోతి డమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవిందు నాయక్, జాకారం మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, మండల అధ్యక్షులు పాలపు శ్రీనివాస్, విజయ్ రాంనాయక్, అన్న తిరుపతి, గండి కుమార్, రాసమల్ల సురేందర్, మహేష్, భూక్య జంపన్న, ఆది రెడ్డి, రాజేందర్, స్వరూప, బీఆర్ఎస్ వి కాకతీయ విశ్వవిద్యాలయం నాయకులు కొనుకంటి ప్రశాంత్, సాయిని రాకేష్, కొమరం సిద్దు, సాధబోయిన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన సభకు తరలి వెళ్లిన మాలలు




గణపురం రూరల్ డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య : సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరగనున్న మాలల సింహగర్జన సభకు మాల సంఘం జిల్లా నాయకుడు, సభ ఇంచార్జ్ ముప్పిడి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం గణపురం మండలం నుంచి పెద్దఎత్తున మాలలు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో అతిపెద్ద కుల జనాభా మాలలదేనని, రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షలు మంది మాలలు ఉన్నారని, తమ జాతి ఆత్మగౌరవం కోసం, హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం మాలలంతా రాజకీయాలకు అతీతంగా సింహగర్జన సభకు తరిలి వెళుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం మండల నాయకులు రేవెల్లి వెల్లి హరిప్రసాద్, గుండు నారయణ, బొల్లం రాజేందర్, గంపల రాజయ్య, పోతుల విజేందర్ గంపల వేణు, గంపల విజేందర్, గంపల శ్రీకాంత్, సాంబయ్య, మునేందర్, శంకరయ్య, గంపల స్వామి, బండారి రాజమౌళి, బొల్లం మధుకర్ తదితరులు ఉన్నారు.

## సిల్వర్ మెడల్స్ సాధించిన నలుగురు విద్యార్థినులు



ఏటూరునాగారం. డిసెంబర్ 1.మేజర్ న్యూస్ సూర్య : సర్దార్ పటేల్ స్టేడియంలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో అంతరా కళాశాలల అథ్లెటిక్స్ పోటీలో నిర్వహించారు.రెండు రోజులుపాటు జరిగిన పోటీలలో తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల - ములుగు నుండి డిగ్రీ కళాశాల నుండి విద్యార్థులు నలుగురు విద్యార్థునులు 400 బాటన్ రిలే మహిళల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు బహుమతి పొందిన డిగ్రీ కళాశాల విద్యార్థుల వివరాలు యూ. స్రవంతి (బి జెడ్ సి థర్డ్ ఇయర్) భవ్య .బి (ఏ థర్డ్ ఇయర్) సిహెచ్ .నవ్యశ్రీ (బీ జెడ్ సి ఫస్ట్ ఇయర్) జి. దీపిక (బి ఏ థర్డ్ ఇయర్) అలాగే 23 నవంబర్ -2024 జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన ఇంటర్ కాలేజీ టోర్నమెంట్ మహిళల బాక్సింగ్ విభాగంలో కళాశాల విద్యార్థిని ఏ . నందిని నవ్య శ్రీ (బి. జెడ్.సి. థర్డ్ ఇయర్) ఆల్ ఇండియా ఛాంపియన్షిప్ పంజాబ్ కి సెలెక్ట్ అవడం జరిగింది.

ఈ పోటీల యందు గెలుపొందిన విద్యార్థులను మా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక .కె ,వైస్ ప్రిన్సిపాల్ బి. ప్రమీల ఫిజికల్ డైరెక్టర్ ఎం. రజిని మరియు కళాశాల బృందం, తోటి విద్యార్థులు అందరూ అభినందించారు.

## ప్రమాద బీమా చెక్ అందించిన మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మల్హార్, డిసెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య:మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త దుద్దిల్ల నిశాంత్ విద్యుత్ ఘాతానికి గురై మరణించగా టిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉండడంతో ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కంపెనీ నుండి మంజూరైన చెక్కును మంథని మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆ కుటుంబానికి చెందిన వారికి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేశారు బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాల మేరకు చెక్కుల అందజేసినట్లు వారు తెలిపారు. ఇందులో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డా. అప్పయ్య వైద్యసేవలు మరువలేం

### ఏజెన్సీ మారుమూల గ్రామాలకు వైద్యం అందించేందుకు ఎనలేనికృషిచేశారు

### జిల్లా మాజీ వైద్యాధికారి అప్పయ్యకు ఘనంగా వీడ్కోలు



ములుగురూరల్, డిసెంబర్ 1(మేజర్ న్యూస్ సూర్య): ఆదివాసీ సమాజం నుండి మొదటి తరం వైద్యునిగా డాక్టర్ అప్పయ్య వైద్య వృత్తిలో నిలిచిపోతారని, ఆయన సేవలను జిల్లా ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని డాక్టర్ అప్పయ్య వీడ్కోలు సమావేశంలో వక్తలు అభివర్ణించారు. జిల్లా వైద్య సమావేశపు హాలులో ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ అప్పయ్యకు ఘనంగా వీడ్కోలు సన్మానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, ఆత్మీయులు, ఆదివాసీ నాయకులు డాక్టర్ అప్పయ్య చేసిన వైద్య సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆదివాసి సమాజం నుండి మొదటి తరం వైద్యునిగా వైద్యవృత్తిలో కి వచ్చి తన స్వంత జిల్లా అయిన ములుగు లోనే తన ఉద్యోగ ప్రస్థానం ను ప్రారంభించి వైద్యశాఖలో అంచలం చెలుగా ఎదిగారన్నారు. 2014 లో ఉమ్మడి జయశంకర్ జిల్లా వైద్యాధికారిగా, ములుగు జిల్లాఏర్పాటు తరువాత జిల్లా వైద్యాధికారి గా తన స్వంత జిల్లాలోనే విధులు నిర్వర్తించారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వైద్య సేవలు లు ప్రతి మారుమూల గ్రామానికి అందే విధంగా కృషి చేస్తూ, తానే తన సిబ్బందితో నేరుగా వాగులు, వంకలు, నదులు దాటుతూ మారుమూల ఆదివాసీలకు వైద్యం అందే వరకూ కృషి చేసిన వైద్య కృషీ వలుడు డాక్టర్ అప్పయ్య అని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వైద్య సేవల లో ములుగు జిల్లా ను రాష్ట్రం లోనే మొదటిగా నిలిపిన ఘనత మన డాక్టర్ అప్పయ్యకే దక్కుతుందన్నారు. అందరితో కలివిడిగా ఉంటూ, చిన్న పెద్ద అందరిని పలకరిస్తూ ములుగుజిల్లా ప్రజలందరికీ వైద్యపరంగానే కాకుండా ఇంటిమనిషి గా ఉండేటువంటి మనస్తత్వం డాక్టర్ దని పేర్కొన్నారు. డాక్టర్ అప్పయ్య ఇంకా ఉన్నత పదవులను అలంకరిస్తారు అని ఆయన ఎక్కడున్నా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాల తో ఉండాలని వక్తలు కోరుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు రాజేందర్ గౌడ్, ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మంకిడి రవి, రాష్ట్ర కార్యదర్శి అన్నవరం రవికాంత్, ప్రజాసంఘాల నాయకులు ముంజాల భిక్షపతి గౌడ్, తుడుం దెబ్బ ములుగు డివిజన్ అధ్యక్షులు వజ్జ రాజు, జంపాల రవీందర్, దండు అశోక్, దబ్బ గట్ల నారాయణ, కొత్త సురేందర్, పత్రి శ్రీధర్ , శిరుప సతీష్, జనగాం బాబురావు, కొప్పుల రవి జాఫర్ భాస్కర్ ములుగు మండల వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎంపిటిసి లు యువకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాల మాదిగలను విడదీస్తే ఊరుకోం

### మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి



గీసుకొండ డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య)మాల మాదిగలను విడదీస్తే ఊరుకోబోమని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి హెచ్చరించారు.ఆదివారం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నేతృత్వంలో గీసుగొండ మండల అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హలో మాల చలో హైదరాబాద్ జై సింహ గర్జన సభకు మాలలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహ స్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వద్దు..కలిసి ఉంటేనే ముద్దని అన్నారు.మాల మాదిగలను విడదీస్తే ఊరుకునేదే లేదని,మందకృష్ణ మాదిగ రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నాడని ఆయనకు తగిన రీతిలో బుద్ధిచెప్తమని అన్నారు.ఎస్సీ వర్గీకరణకు ఎవరైనా మద్దతిస్తే ఊరుకునేది లేదని తెలిపారు.సభకు తరలివెళ్లిన వారిలో గీసుగొండ,మనుగొండ, ఏలుకుర్తి,మొగిలిచర్ల ,గ్రామాలకు చెందిన పసుల రాజేందర్,సంపత్, వైకుంఠం,నవీన్,నాగరాజు శ్యామ్ తుప్పరి రాంబాబు రమేష్,నాంపల్లి సారంగం,ఎల్ల స్వామి,శంకర్ పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నిక



రేగొండ(గోరి కొత్తపల్లి),డిసెంబర్ 01(మేజర్ న్యూస్ సూర్య): బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హైదరబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది.ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గోరి కొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన కాడవవేన రాకేష్ యాదవ్ ను నియమించినట్లు సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.కాగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ బీసీ ల సమానత్వం,రిజర్వేషన్ల కేటాయింపు,జాతి అభివృద్ధికి సంఘ నాయకుల ఆదేశాల మేరకు కృషిచేస్తానన్నారు.తన మీద నమ్మకంతో నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్,బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### మాలల సింహ గర్జనకు తరలిన మాల మహానాడు శ్రేణులు



రాయపర్తి, డిసెంబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య): హైదరాబాదు లోని పరేడ్ గ్రౌండ్ లో హలో జరిగే రాష్ట్రస్థాయి మాలల సింహ గర్జన సభకు జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు ఉబ్బని సింహాద్రి ఆధ్వర్యంలో ఆదివారం మాల మహానాడు శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు ఉబ్బని వీరస్వామి,ఉబ్బనీ నవీన్,బొడ్డు రంగయ్య, ఉబ్బని కుమారస్వామి,ఉబ్బనీ అశోక్, బల్లెం యాదగిరి, ఉబ్బని వెంకటయ్య,రాజు, కమటం పార్వతి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




చిట్యాల, డిసెంబర్ 1 మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కోడెపాక రఘుపతి సందర్శించి పరిశీలించారు. మండల స్థాయి వ్యాస రచన పోటీలలో జడలపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన వైష్ణవి ప్రథమ స్థానం, మోడల్ స్కూల్ కు చెందిన కే కీర్తి ద్వితీయ స్థానం, కేజీబీవీ చెందిన నవ్యశ్రీ తృతీయ స్థానం సాధించారు. అనంతరం వీరికి ఎంఈఓ రఘుపతి ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, ఆయా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్వీస్ టు మాన్ కైండ్ సంస్థ దుప్పట్లు చీరలు పంపిణీ



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 1సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలంలోని మల్లాపురం కర్రీవని గుప్ప గ్రామంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి మర్రి లక్ష్మా రెడ్డి కాలేజ్ నుండి బిటెక్ విద్యార్థులు సర్వీస్ టూ మాన్ కైండ్ అనే సంస్థ ద్వారా వెంకటాపురం మండలంలోని మల్లాపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలు 50 మందికి పైగా దుప్పట్లు చీరలు చిన్నపిల్లలకి పేద వారికి వృద్ధులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాయం రమణ చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ అమ్మ ఫౌండేషన్ నుండి కుర్సం లవన్ కుమార్, ముఖ్యంగా హైదరాబాద్ నుండి స్వచ్ఛంద సంస్థలకు విద్యార్థులకు మన ఏజెన్సీ ఏరియాలో చేసిన కార్యక్రమాలు చేయూత ఫౌండేషన్ తరపునా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# అస్తవ్యస్తంగా గురుకుల విద్యార్థుల భవితవ్యం





## కల్తీ ఆహారాలతో ప్రశ్నార్థకంగా విద్యార్థుల భవితవ్యం

### గురుకుల బాటలో బిఆర్ఎస్ నేతల ఆవేదన

గోవిందరావుపేట, డిసెంబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గురుకుల పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు అధ్వానంగా మారిందని బిఆర్ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆదివారం గురుకుల బాట కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగ జ్యోతి, ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, భూక్య జంపన్నలు పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలల యొక్క భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, 11నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దాదాపు 50 మంది గురుకుల విద్యార్థులు కల్తీ ఆహారం తిని ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ గురుకుల పాఠశాలల యొక్క వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారాయి అన్నారు. గురుకులాలను, పూర్తిగా తీసివేయాలని కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చల్వాయి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు దుప్పట్లు లేవని తెలుపగ వెంటనే ఏనుగుల రాకేష్ రెడ్డి చలించిసుమారుగా 100 దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లకావత్ నరసింహా నాయక్, గ్రామ అధ్యక్షులు నాం పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి బైకని ఓదెలు, అధికార ప్రతినిధి భూరెడ్డి మధు, సీనియర్ నాయకులు బొల్లం ప్రసాద్, కొండ రమేష్, గోదా కనకయ్య, పల్లెపు కుమారు, రాసమల్ల సమ్మయ్య, వడి అశోకు, దున్నపోతుల నాగరాజు, ఎదు ల పోషాలు, ఓట్ల మోహన్, కురుసపల్లి విజయ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### తుడుం దెబ్బ మహా సభలు

## విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్

మంగపేట, డిశంబర్ 01, సూర్య(మేజర్ న్యూస్):డిసెంబర్ 22, 23 తేదిలలో ములుగు జిల్లా కేంద్రంలో నిర్వచించే తుడుం దెబ్బ రాష్ట్ర మాహా సభలు విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్దన్ పిలుపునిచ్చారు. ఆదివారం మంగపేట తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల ప్రధాన కార్యదర్శి ఆగబోయిన చంద్రకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్దన్ హాజరై మాట్లాడుతూ ఎస్టీ లలో వర్గీకరనే లక్ష్యంగా ఆదివాసీలు పోరాటం చేయాలని అన్నారు. అందుకు ఆదివాసీలు సంఘటితం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాల ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతీయ కో కన్వీనర్ పొడెం రత్నం, రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రావణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేష్, మండల ఉపాధ్యక్షులు ఆగబోయిన సాయి కుమార్, జబ్బ వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో తృతీయ బహుమ జాడి రాధిక



ఏటూరు నాగారం. డిసెంబర్ 1.మేజర్ న్యూస్ సూర్య : నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి వరంగల్ బాలికల టీం తృతీయ బహుమతి గెలుపొందడం జరిగినది. ఈ పోటీలలో ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండల కేంద్రానికి చెందిన జాడీ రాధిక వరంగల్ టీం విజయంలో తన పాత్ర కీలక పోషించి వరంగల్ టీం విజయ పథకంలో ఉంచింది అని కోచ్ పర్వతాల కుమారస్వామి తెలిపారు

## వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 1 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా ఏటూరు నాగారం చల్పాక ఎన్ కౌంటర్ నేపథ్యంలో ఆదివారం వెంకటాపురం మండలం పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. వెంకటాపురం వాజేడు ప్రధాన రహదారులు జల్లెడ పడుతూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పంపించారు. వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని జెల్ల కాలనీ గ్రామ శివారులో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు.



# విద్యార్థులు ఇష్టంతో ఉన్నత చదువులు చదవాలి

### ఎంపీఓ శ్రీధర్ రావు



తాడ్వాయి డిసెంబర్ 01మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు ఇష్టంతో కష్టపడుతూ ఉన్నత చదువులు చదవాలని తల్లిదండ్రుల ఆశలు ఆశయాలు నెరవేర్చాలని మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రావు కోరారు. ఆదివారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో ఉన్నత రంగాలలో రాణించాలని కోరారు.ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నదని వివరించారు. ఏడాది విద్య కోసం ప్రభుత్వం విడుదల చేసిన అంశాలను తెలిపారు. దీంతో విద్యార్థులు తమ నైపుణ్యాలతో తమ లక్ష్యాలను నెరవేర్చి అనేక రంగాలలో రాణించాలని కష్టపడుతూ ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అనంతరం ఎంఈఓ రేగ కేశవరావు మాట్లాడుతూ విద్యార్థులకు అనుకూలంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని విద్య పట్ల మక్కువతో విద్యార్థులు తమ నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని కోరారు.ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పుష్పనీల,ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ నీలం బాబు, జడ్పీహెచ్ఎస్ కాటాపూర్ ఉపాధ్యాయుడు జయపాల్ ,సి ఆర్ పి కళ్యాణి ,రమేష్ సారయ్య, కెజిబివీ మేడారం, ఊరట్టం, కాటాపురం,ఇందిరానగర్ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### కోట గుళ్ళు గోశాల

## గోమాతలకు దాన బస్తాల వితరణ

గణపురం రూరల్ డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన,రోజా రఘు గౌడ్ దంపతుల కుమార్తె వర్షిత జన్మదిన సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాన బస్తాలను అందజేసిన రఘు గౌడ్, రోజా దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



# కాటారంలో పత్తి రైతుల నిలువు దోపిడి

**రైతుల అవసరాలను సొమ్ము చేసుకుంటున్న దళారులు**

**ట్రేడ్ లైసెన్స్ లేకుండానే విచ్చలవిడిగా పత్తి కొనుగోళ్ళు**

**చోద్యం చూస్తున్న మార్కెట్ శాఖ అధికారులు**



కాటారం , డిసెంబర్ 01, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పత్తి రైతులు నిలువు దోపిడికి గురవుతున్నారు. రైతులు ఆరు కాలాలపాటు కష్టించి పండించిన పంటలకు సరైన ధర రాక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నిబంధనలు పెట్టడంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. దీనిని ఆసరా చేసుకున్న దళారులు ఇష్టం వచ్చిన రీతిలో కొనుగోలు చేస్తూ తూకాల్లో మోసం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం పత్తి, ధాన్యం వ్యాపారం చేయాలంటే మార్కెటింగ్ శాఖ నుండి ట్రేడ్ లైసెన్స్ పొందవలసి ఉంటుంది. కాని కాటారం సబ్ డివిజన్ లో ఎలాంటి నిబంధనలు లేకుండానే అక్రమ కాంటాలు పెట్టి రైతులను దోచుకుంటున్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో వేల ఎకరాల్లో వరి, పత్తిని సాగు చేయడం దళారులకు లావా సాటిగా మారింది. రైతుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని తక్కువ ధరకే పత్తి కొనుగోలు చేసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. గ్రామాలలో పత్తి కొనుగోలు చేసుకోవాలంటే వ్యవసాయ మార్కెట్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కాటారంలో పత్తి ట్రేడింగ్ లైసెన్సులు లేకుండానే దళారులు రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకే పత్తి కొనుగోలు చేస్తున్నారు. మండల పరిధిలో రెండు జిన్నింగ్ మిల్లులలో సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు . రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 8 నుండి 12 శాతం లోపు తేమ ఉంటే మార్కెట్



మద్దతు ధర రూ.7521 గా ప్రస్తుత రేటు ఉంది. తేమ శాతం పేరుతో సిసిఐ కొనుగోలు చేయకపోవడంతో రైతులు కూలీల అవసరాలకు, పిల్లల చదువులకు , అప్పులు కట్టలేక రైతులు అవసరాలను దళారులు ఆసరాగా చేసుకొని రు.6000 నుండి 6300 ధరను నిర్ధారించి వారు ఏర్పాటు చేసుకున్న దుకాణాలలో కాంటాలు వేసి జోకుతున్నారు. లైసెన్సులు లేకుండా విక్రయాలు చేయబట్టడంతో ధరల నిర్ణయంలో తూకాలలో మోసాలు జరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ నుండి ట్రేడ్ లైసెన్స్ లేకుండా అక్రమంగా రైతుల సొమ్మును దోచుకుంటూ ప్రభుత్వ మార్కెటింగ్ ఆదాయానికి గండి కొడుతున్నారు. ప్రభుత్వం నుంచి లైసెన్స్ తీసుకోకుండా గ్రామాలలో పత్తి కొనుగోలు చేసుకుంటున్నా దళారులపై మార్కెటింగ్ శాఖ చర్యలు తీసుకోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ట్రేడింగ్ లైసెన్స్ ఫీజు రూ. 5000గా, దరఖాస్తు ఫారం కు రు.1000 ఉంటుందని, దారవత్తు కింద లక్ష రూపాయలు డిపాజిట్ చేయవలసి ఉంటుందని, ఈ లైసెన్స్ ఫీజు మూడు సంవత్సరాలు పని చేస్తుందని కాటార మార్కెట్ సెక్రెటరీ తెలిపారు. అధికారులు స్పందించి రైతులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్న దళారులపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు రైతుల పాలిట శాపంగా నిలుస్తున్నాయని , తేమ శాతం నిబంధనలు పెట్టడంతో కష్టపడి పండించిన రైతు నష్టపోతున్నాడని రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ తీరుతోనే గ్రామాలలో దళారులు పుట్టగొడుగుల వెలుస్తున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజా పాలన విజయోత్సవాలపై వ్యాసరచన పోటీలు



## విజేతలకు బహుమతులు అందజేసిన డిసిఇబి సెక్రెటరీ

రాయపర్తి, డిసెంబర్ 1( మేజర్ న్యూస్ సూర్య):జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ ఆదేశాలకు మేరకు ఆదివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి ఉప్పలయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలపై విద్యార్థులకు భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర అనే అంశంపై 5వ, తరగతి నుంచి 7వ, తరగతి విద్యార్థులకు, నేనే సీఎం అయితే నా పాత్ర ఏంటి అనే అంశంలో 8వ నుంచి 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమా లో ముఖ్యఅతిథిగా డి.సి.ఇ.బి సెక్రెటరీ గారే కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం చేపడుతున్నటువంటి కార్యక్రమాలలో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.భారతదేశంలో రైతుల పాత్ర అనే అంశంపై వివిధ పాఠశాల నుంచి వచ్చినటువంటి విద్యార్థులు రైతుల ప్రాముఖ్యత దేశాభివృద్ధిలో వారి ఆవశ్యకత అనే అంశంపై రైతులను ప్రోత్సహించా లని అన్నారు రైతులు వివిధ రకాల పంటలు సులభతరమైనటువంటి పద్ధతిలో పండించాలని అన్నారు.ఎక్కువగా కెమికల్స్ వాడకుండా రసాయన రహిత పంటలు పండించేటువంటి రైతులను ప్రోత్సహించాలని కోరారు.

రైతులకు మద్దతు ధరగిట్టుబాటు ధరను కల్పిస్తూ రైతులను వ్యవసాయం పట్ల ఎక్కువ లాభాలు వచ్చే విధంగా చేసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.అనంతరం సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి సహస్ర,ద్వితీయ బహుమతి రక్షిత,జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి జి అక్షర సాయి,ద్వితీయ బహుమతి జి శ్రీధర్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.మండల స్థాయి లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్, కుమారస్వామి,శంకర్, నరేం దర్, రమ, ఎంఆర్సి లు యాకన్న,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తొలి అమరుడు పోలీసు కిష్టయ్య చిత్రపటానికి నివాళులు

రాయపర్తి, డిసెంబర్ 1(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు పోలీసు కిష్టన్న ముదిరాజ్ అమరుడై నేటికీ 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలంగాణ ముదిరాజ్ సభ మండల అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ ముదిరాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముద్ర బోయిన సుధాకర్ ముదిరాజ్,గుంటుక యాకయ్య ముదిరాజ్, ముద్ర బోయిన నరేష్ ముదిరాజ్, ముద్రబోయిన ప్రశాంత్ ముదిరాజ్, బండారి దినేష్ ముదిరాజ్, బండారి శ్రీకాంత్ ముదిరాజ్,ముద్రబోయిన అఖిల్ ముదిరాజ్,సోడెపు రాజు ముదిరాజ్, కుక్కల సాయి ముదిరాజ్, భాష బోయిన శ్రీకాంత్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అధికారులు



గూడూరు డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలో ఆదివారం రోజు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, మండల వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్, తహసిల్దార్ శ్వేత లు స్థానిక గూడూరు మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న వడ్లను తేమ శాతాన్ని పరిశీలించారు రైతులు వడ్లను కొనుగోలు సెంటర్లకు తీసుకొని వచ్చేటప్పుడు వినియోగదారులు అడిగే సాధారణ ప్రశ్నల జాబితాకు సమాధానాలు అందించే పత్రం నిబంధనలను తప్పకుండా పాటించి, ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందాలన్నారు అంతేకాకుండా వర్షాభావ సూచనలు ఉన్నాయి కాబట్టి రైతులందరూ తప్పకుండా ధాన్యం పై తాటి పత్రిలు కప్పుకోవాలని సూచించారు.

## గుడుంబా స్థావరంపై పోలీసుల దాడులు



దేవరుప్పుల డిసెంబర్ 01 (మేజర్ న్యూస్ సూర్య):గుడుంబా స్థావరంపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. దేవరుప్పుల మండలంలోని బోడబండ తండాకు చెందిన భూక్య మల్లేష్ అతని భార్య బుజ్జి లు కలిసి గుడుంబా తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం గుడుంబా స్థావరంపై దాడులు నిర్వహించి స్థావరాన్ని ధ్వంసం చేశామని స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ఈ దాడులలో 15 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 4 లీటర్ల సారా ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ కానిస్టేబుల్ లు యాకేష్ మసూద్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఇనుగుర్తి, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా పాలన విజయోత్సవ దినోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలకు మండలంలోని ఇనుగుర్తి,మెచరాజుపల్లి,కోమటిపల్లి,చిన్న ముప్పారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొనగా ఎన్ ప్రణీత అనే విద్యార్థిని జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక అయినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంఈఓ జంగా రూపా రాణి ఉపాధ్యాయులు యాకయ్య,గుండ్రపల్లి రవీందర్ పాల్గొన్నారు.

# తొర్రూర్ ఆర్టీసీ డిపో ముందు సాగర సంగమం





### ప్రయాణికులకు సిబ్బందికి మురికి నీరు స్వాగతం

### నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అధికారుల అల సత్వమా

### ఈగలు దోమలు తో చుట్టుపక్కల వారికి ఇబ్బంది

### స్వచ్ఛభారత్ జాడ లేని ఆర్టీసీ డిపో

తొర్రూరు డిసెంబర్ 01 మేజర్ న్యూస్. (సూర్య)తొర్రూర్ ఆర్టీసీ డిపో ముందు పాల కేంద్రం నుండి కొత్తగా ఏర్పాటు చేసిన డ్రైనేజీ నుండి మురికి కాలువ నుండి నీరు చేరి బస్ డిపో ముందు కాలువ పూర్తి చేయకపోవడంతో కాలువలో నుండి వచ్చే మురికినీరు బస్ డిపో ముందు వరంగల్ ఖమ్మం హైవే రోడ్డుపై ఒక నదిలా ప్రవహిస్తున్నది. మురికి నీరు రోడ్డు మీద చేరడంతో బస్సు డిపో ముందు బస్సులో ప్రయాణించే ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉంది. ప్రయాణికులు కూసోవడానికి డిపో ముందు బెంచి ఉన్న దానిమీద కూసునే భాగ్యం ప్రయాణికులకు కలవడం లేదు. ప్రయాణికులు బస్ కోసం వేచి ఉన్నప్పుడు మురికి నీటి నుండి వచ్చే దుర్గందాన్ని ప్రయాణికులు పీల్చుకొని రోగాల పాలు కావలసి వస్తున్నది. డిపోలోకి వెళ్లే సిబ్బంది టూ వీలర్స్ పై బయటికి లోపటికి వెళ్లే క్రమంలో ప్రయాణికుల మీద మురికి నీరు వారి పరిశుభ్రమైన బట్టల పై పడుతున్నది. ఇప్పటికైనా మేల్కొని అధికారులు ప్రయాణికులకు చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలగకుండా చూడవలెనని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# వరల్డ్ ఎయిడ్స్ డే అవగాహన సదస్సు

### కస్తూరిబా విద్యాలయంలోలయన్స్ టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల .సురేష్ ఆధ్వర్యంలో బాలికలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ



తొర్రూరు డిసెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయంలో (కేజీబీవీలో ) ఎయిడ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన సమావేశం టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చింతల సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మరియు ప్రజలందరికీ కూడా ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ నాప్కిన్సును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ సేవే మార్గం- సేవే లక్ష్యంగా పనిచేస్తుందని దానిలో భాగంగా కస్తూరిబా గాంధీ విద్యాలయంలో బాలికలకు శానిటరీ నాప్కిన్స్ ఈరోజు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ చార్టర్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్,కోశాధికారి ఎద్దు వెంకన్న, పూర్వ అధ్యక్షులు డయాబెటిక్ క్యాంప్ చైర్మన్ రాయిపెల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు ఇల్లందుల శ్రీనివాస్ బాతుక బుచ్చిరామయ్య కొలుపుల శ్రీనివాస్ మరియు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు మనెమ్మ, సబిత, నాగలక్ష్మి మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాటన్ బెల్స్ దగ్ధమైన ప్రదేశాన్ని సందర్శించిన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని



వరంగల్ డిసెంబర్ 1, మేజర్ న్యూస్ ( సూర్య) మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పూడూరు విలేజ్ లోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి కాటన్ బెల్స్ సెంట్రల్ వేర్ హౌస్ వారి ఆధ్వర్యంలో గల గోదాంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. ఇందులో 75 వేల పత్తి బేళ్ల నిల్వ సామర్థ్యం గల గోదాం లో నిల్వ ఉంచిన సుమారు 16 వేల నుండి 17వేల కాటన్ బెల్స్ ప్రమాదవశాత్తు దగ్ధమైనాయి. దీని వలన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సుమారు 40 నుండి 50 కోట్ల వరకు ఆర్థిక నష్టం వాటిల్లినదని తెలిపినారు. ఈ అగ్ని ప్రమాదంలో చెలరేగిన మంటలు బలమైన గాలులు వీచడం వలన బెళ్ళు కాలిపోయి గోదాం నేలమట్టమైనది. ఈ అగ్ని ప్రమాద ఘటనా స్థలంను సి సి ఐ సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆఫీసర్ ముంబై, తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, సి సి ఐ, సి జి ఎం పాణిగ్రహి ముంబై, సి సి ఐ అదిలాబాద్ బ్రాంచ్ మేనేజర్ మిశ్రా,సి సి ఐ వరంగల్ బ్రాంచ్ జనరల్ మేనేజర్ అర్జున్ దవే, సెంట్రల్ వేర్ హౌజ్ గోదాం ఆర్ఎం, ఫైర్ డిపార్ట్మెంట్ డిఎఫ్ఓ తో కలిసి ఆదివారం ప్రమాద ఘటనా స్థలంను సందర్శించి పరిశీలించడం జరిగినది. గోదాములు చాలా పెద్దగా పొడవుగా ఉండి ఎలాంటి పార్టీషన్స్ లేకుండా ఉండడం వలన ఎక్కువ నష్టం వాటిల్లినదని అభిప్రాయపడినారు. ఈ సందర్భం లో తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి భవిష్యత్తులో ఇలాంటి అగ్ని ప్రమాదాల నివారణలో అవసరమైన తమ వంతు సహాయ సహకారాలు అందించగలమని హామీ ఇవ్వడం జరిగినది.

# పునరుత్పాదక వనరులే శక్తి వనరులు



మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ

కొత్తగూడ డిసెంబర్ 01 (మేజర్ న్యూస్ (సూర్య)ప్రజాపాలనవిజయోత్సవాలలో భాగంగా మొదటి రోజు మండల విద్యా శాఖ కొత్తగూడ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో'పునరుద్ధరించబడిన శక్తి వనరులు' అంశంపై వ్యాస రచన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీ నారాయణ ముఖ్య అతిది గా హాజరై మాట్లాడుతూ భూమిపై సకల ప్రాణులకు జీవనాధారమైన పునరుత్పాదక శక్తి వనరులను కాపాడుకోనట్లయితే భవిష్యత్ తరాలకు తీరని నష్టం జరుగుతుందని అలాగే ప్రకృతిని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే విజయోత్సవాల సందర్భంగా హాజరైనవిద్యార్థులకు,నిర్వాహకులకు , ఉపాధ్యాయులు, సీ ఆర్పీలకు స్వీట్లు పంపిణీ చేయడంజరిగింది. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని అక్షయ జడ్.పి.హెచ్.ఎస్ పొగుళ్లపల్లి, ద్వితీయ బహుమతి ని మధుప్రియ టి టి డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ కొత్తగూడ, తృతీయ బహుమతి ని .రితిక జడ్పిహెచ్ఎస్ ఎదుల్లపల్లిలు కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులు, పాల్గొన్నవారికి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బత్తులపెల్లి ప్రధానోపాధ్యాయులు సరియా, సుధాకర్, కృష్ణ మోహన్, దశరథం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ,విద్య వేడుకలలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ డిసెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య)**ప్రజా పాలన విజయోత్సవ విద్య లలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధి లోని సుబేదారి ప్రభుత్వం ఉన్నత పాఠశా లలో నిర్వహించిన విద్య, విజయోత్సవాల వేడుక లలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాది పాలనపై విద్యార్థిని,విద్యార్థుల చేత నిర్వహించిన వ్యాస రచన పోటీ లలో ఉత్తమ ప్రతి కనభర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎమ్మెల్యే మూమెంటో, శీల్డ్‌లను అందించారు.విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రమాక అభివృద్ధి లక్ష్యంగా గడిచిన ఏడాది కాలంగా ముఖ్యమంత్రి, మంత్రులు,ఎమ్మెల్యే లు త్రికరణ శుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని అన్నారు. వ్యాస రచన లో పూర్వ వరంగల్ చరిత్ర, అభివృద్ధి అంశాలను కూడా పొందుపరాచాలని జిల్లా విద్య శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఉన్నతమైన ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.గడిచిన ఏడాది కాలం లో ప్రజా ప్రభుత్వం వరంగల్ జిల్లా లో చేసిన అభివృద్ధి,గతంలో కంటే మెరుగైన ఫలితాలు రావడం పట్ల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విద్యార్థులకు కూడా అభివృద్ధిలో ఉండే మార్పులు తెలియచేయాలని



సూచించారు.మన వరంగల్ కేంద్రంలో ఉన్న సైన్స్ సెంటర్ ను సుమారు 10 కోట్ల అభివృద్ధి (పునరుద్ధరణ ) చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలల లోని విద్యార్థు లను ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించి,వైజ్ఞానిక విద్యను అందించడానికి ముందుకు వస్తుందని తెలిపారు.మన ప్రభుత్వం అన్ని రంగాల కు పెద్దపీట వేస్తున్నదని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారిని డి వాసంతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సింహ గర్జనకు భారీగా తరలిన నడికూడ మాలలు



జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు

పరకాల రూరల్ డిసెంబరు 1 మేజర్ న్యూస్:మాలల సింహగర్జన సభ ఆదివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ ఏర్పాటు చేయడం జరిగింది . సభకు నడికుడ మండల కేంద్రంలోని మాలలు పెద్ద సంఖ్యలో బయలుదేరడం జరిగింది. మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల ఐక్యత దెబ్బతీసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ ప్రయత్నాలను మానుకోవాలని అన్నారు. మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని మాలలు అందరూ ఏకమై ఐక్యతతో ఎదుర్కోవాలన్నారు. వాస్తవ పరిస్థితులను పరిశీలించకుండా వర్గీకరణ పై ముందుకు వెళ్లడాన్ని వ్యతిరేకిస్తున్నామని, కొంతమంది స్వార్థ రాజకీయ నాయకుల కోసం మాల, మాదిగలను విడదీస్తున్నారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై వ్యాస రచన పోటీలు

ధర్మసాగర్ డిసెంబర్ 1 (మేజర్ న్యూస్) పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి పోటీల వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందన్నారు. మండలంలోని వివిధ పాఠశాల సంబంధించిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఇలాంటి పరీక్షల వల్ల భవిష్యత్తులో విద్యార్థులు కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో మంచి మార్కులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా డిసెంబర్ 7 8 తేదీల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో రకరకాల క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఈ క్రీడల్లో పాల్గొనాల్సిన విద్యార్థిని విద్యార్థులు వారి ఉపాధ్యాయులకు పేర్లు ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో



అనిల్ కుమార్ తో పాటు ఎంఈఓ రాంధన్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరుడు బాల్ మల్లేష్ కు మరణం లేదు



హనుమకొండ డిసెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య)దేశ విప్లవోద్యమంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తున్న వర్గ పోరాటాల లో విద్యార్థి, యువజన దశ నుండే పోరాట బాటబట్టిన అమరుడు చిరస్మరణీయుడు కామ్రేడ్ నక్క బాలు మల్లేష్ అమరవీరుల త్యాగాలను ఆశయాలను ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా మరణిస్తాం మరణిస్తాం ప్రజల కొరకే మరణిస్తాం జీవిస్తాం జీవిస్తాం ప్రజల కోసమే జీవిస్తాం అంటూ నిత్యం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పార్టీ నిర్మాణం కొరకు అనుక్షణం కృషిని కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆకస్మికంగా గుండెపోటుకు గురై భౌతికంగా కుటుంబానికి పార్టీకి అందనంత దూరము ప్రయాణించినప్పటికీ పేద ప్రజల గుండెల్లో కామ్రేడ్స్ హృదయాల్లో నిత్యం జీవించే జీవన సందేశాన్ని అందిస్తూనే ఉంటాడని ఆదివారం హనుమకొండ లో విప్లవ జోహార్లు నివాళులు అర్పించిన కార్యక్రమం లో నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి మానవ హక్కుల ఉద్యమ నేత దొమ్మటి ప్రవీణ్ కుమారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నక్క బాలు మల్లేష్ సోషలిజం, కమ్యూనిజం గురించి చెప్పడం మాత్రమే కాదు ఆచరణ వాదిగా ఆచరణ లో చేసి చూపించిన గొప్ప విప్లవ వీరుడు, అమరుడు, నిరుపేద కుటుంబం లో జన్మించినప్పటికీ వ్యక్తిగత జీవితం మాత్రమే జీవితం కాదని ప్రజల కోసము, పార్టీ కోసము పనిచేయడం మహోన్నతమైన జీవితమని భావించి 40 సంవత్సరాల క్రితమే కులాంతర వివాహము చేసుకుని కులవర్గ పోరాటాలని సమంతరంగా నడిపించాలని బాటలు వేసిన మార్గదర్శకుడు నక్క బాలు మల్లేష్. విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, దళిత బహుజన పోరాటాలకు దిక్సూచి గా నిలిచాడు. విడివిడిగా పోరాడుతున్న ప్రజా సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ఐక్య పోరాటాలు చేయాలని భిన్న పార్టీల మధ్య వారధిగా కొనసాగిన నేత బాలు మల్లేష్. ప్రజాస్వామ్య పరిరక్షణ లో పాల్గొంటూ కష్టజీవుల పేద ప్రజల యొక్క హక్కుల సాధన కొరకు మరింత పట్టుదల తో పని చేయడం ద్వారానే ఆయన ఆశయ సాధనకు దోహదపడినప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వాళ్లమవుతాం. నక్క బాలు మల్లేష్ అమరత్వం పట్ల సంతాపాన్ని, వారి కుటుంబాని కి ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం.

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం



ధర్మసాగర్ డిసెంబర్ 1 (మేజర్ న్యూస్) తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు ఎన్నారై ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదివారం ధర్మసాగర్ మండల కేంద్రం చెందిన బొడ్డు విల్సన్ భార్య అయిన సుమలతలు గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఎన్నారై వల్లపురెడ్డి రామిరెడ్డి ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. బొడ్డు విల్సన్ పది నెలల క్రితం మృతిచెందగా ఇటీవల విల్సన్ భార్య అయిన సుమలత ఇటీవల మరణించారు తెలుసుకొని ఆయన కాంగ్రెస్ పార్టీ నేతల ద్వారా ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు బొడ్డు ప్రదీప్ కుమార్ సీనియర్ నాయకులు కొట్టే యాదగిరి బొడ్డు, ప్రేమ్ రాజ్ మంద సైమన్, బొడ్డు రఘు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



గూడూరు డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య ): ఆదివారం దేశ సరిహద్దుల్లో విశ్వాసపాత్రులైన భద్రత దళ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా వివేకనంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు 50 దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆరే వీరన్న గౌరవ అధ్యక్షులు చీర బిక్షపతి కోశాధికారి జూల్లూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి దొడ్డ శ్రీనివాస్ సలహాదారులు చెలూపురి వెంకన్న అసోసియేషన్ సభ్యులు సమ్మయ్య సార్ మంగీలాల్ సార్ రవి సార్ చొక్కా రావు సార్ వీరన్న సార్ రాంబాబు రవి వీరన్న క్రాంతి కుమారస్వామి రాజు నారాయణ సంతోష్ జగన్ నవీన్ జుంకీలాల్ నరేష్ నిమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య





ధర్మసాగర్ డిసెంబర్ 1 (మేజర్ న్యూస్)! ధర్మసాగర్ మండలం ఇలకుర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి నరిశెట్టి సుధాకర్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పరామర్శించారు. మాజీ ఎంపిటిసి తండ్రైన కొమురయ్య మృతి చెందగా ఆయన కుటుంబాన్ని రాజయ్య పరామర్శించి ప్రగాఢ సంతాపని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండలం సర్పంచ్ పురం మాజీ అధ్యక్షులు కర్రసోమిరెడ్డి, మండల కోఆర్డినేటర్ లాల్ మొహమ్మద్, మాజీ కార్యదర్శి దేవేందర్రావు, మాజీ మండల అధికార ప్రతినిధి బేరే హరీష్, నాయకులు కొలిపాక సురేష్, సుధాకర్, వెంకటయ్య, కుమారస్వామి, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గిద్దె రామ నరసయ్య నోట ప్రభుత్వ పథకాల బాట



నెల్లికుదురు డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ప్రభుత్వంచేపట్టినప్రజా పాలనవిజయోత్సవాలలో భాగంగాఆదివారం మండలంలోనిమండల కేంద్రంతో పాటు రత్తిరాంతండా,నైనాల,పార్వతమ్మ గూడెంగ్రామాల్లోతెలంగాణ సాంస్కృతిక సారధి గిద్దె రాంనర్సయ్య కళ బృందంఆధ్వర్యంలోప్రభుత్వం అమలు చేస్తున్నఆరు గ్యారెంటీలుప్రభుత్వం సంక్షేమ పథకాల గురించిగ్రామాలలో ఆట పాటలతోకళ ప్రదర్శనలుఇచ్చి ప్రజలకు అవగాహనకల్పించారు.ఈ కార్యక్రమంలోకళ కారులుగిద్దె రాంనర్సయ్య,బక్కి యాదయ్య, గౌరారపుయుగేందర్,చారు వెంకటేష్,ఉప్పరి సురేష్,బోడపరమేష్,పందుల బుచ్చయ్యతదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలి దశ ఉద్యమ తొలి అమరుడు భూక్యా ప్రవీణ్ నాయక్ కు ఘన నివాళి

### లంబాడా హకుల డోర్నకల్ ఇంచార్జ్- గుగులోత్ రమేష్ నాయక్



దంతాలపల్లి డిసెంబర్01( సూర్య మేజర్ న్యూస్) మలి దశ ఉద్యమంలో భాగంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనతోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, మా నీళ్ళు, మా నిధులు మాకే కావాలని కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నడుం బిగించి దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు లాంటి ఎన్నో కార్యక్రమాలలో పాల్గొని అసువులు బాసిన భూక్య ప్రవీణ్ నాయక్ త్యాగాన్ని గుర్తుచేసుకొని ఆయన వర్ధంతి సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక డోర్నకర్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి బాణోత్ ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలోమహాబూబాబాద్ జిల్లా లోని పలు మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న లంబాడీల ఐక్యవేదిక ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ నాయక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ ప్రవీణ్ నాయక్ గారు2009 సంవత్సరంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధినేత గౌరవ కల్వకుంట్ల చంద్ర శేఖర్ గారు తెలంగాణ సాధన కోసం ఆమరణ నిరహార దీక్ష ను మొదలు పెట్టడం జరిగింది. దాంతో ఉలిక్కిపడిన అప్పటి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దానిని అణిచి వేయడానికి కల్వకుంట చంద్ర శేఖర్ రావు గారిని దీక్ష స్థలం నుండి అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించడం జరిగింది.అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రా సాధనకు అడుగడుగున అడ్డుపడుతున్న తీరును చూసి తీవ్ర కలత చెంది తన చావుతోనైన రాష్ట్రం సిద్దించాలని పూనుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం నర్సింహులపేట మండలం పెద్ద నాగారం గ్రామం గొప తండకు చెందిన భూక్య ప్రవీణ్ నాయక్ ఆత్మర్పణ బలిదానం చేసుకొని అసువులు బాయడం జరిగింది. దీనితో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడి ప్రజలందరూ రోడ్లమీదికి వచ్చి తమ నిరసన గళంను వినిపించి ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం మొదలుపెట్టడం జరిగింది. అయన త్యాగానికి గుర్తుచేసుకొని మలి దశ తెలంగాణ ఉద్యమానికి తన చావుతో ఊపిరి పోసిన రోజును యాది చేసుకొని నేడు లంబాడీల ఐక్యవేడిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళిలు అర్పించడం జరిగింది...
అనంతరం లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త గుగులోత్ రమేష్ నాయక్ గారు మాట్లాడుతూ మనం ఈరోజు అమరుడు భూక్య ప్రవీణ్ నాయక్ చేసిన త్యాగనికి గుర్తుచేసుకొని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒక బంజారా బిడ్డగా ఒక తెలంగాణ బిడ్డగా ఆయన కలలు కన్నా తెలంగాణ ఇంకా ఈ రాష్ట్రంలో రాలేదని మేము భావిస్తున్నమన్నారు... అప్పటి ఆంధ్ర పెత్తందారుల చేతుల నుంచి ఈరోజు మరల రెడ్డి దొరలు, వెలమ దొరల చేతిలో బందీ అయిందన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి పల్లె ప్రకృతి వనాలు, హరితహారాల పేరిట, రైతు వేదికల పేరిట,, ప్రాజెక్టుల పేరు మీద, పరిశ్రమల పేరు మీద ఇతర కారణాలను భుచిగా చూపించి గిరిజన బంజారా వ్యవసాయ రైతుల భూములను లాక్కొవడం జరిగింది.. ఉన్న కొద్దీ భూమి కూడా ప్రభుత్వం లాక్కోవడంతో పొట్టతిప్పల కోసం కట్టుబట్టలతో పెద్దపెద్ద పట్టణాలకు వలస వెళ్లి అడ్డ కూలీలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. అనంతరం లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోత్ ప్రవీణ్ నాయక్ గారు మాట్లాడుతూ యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్ లాంటి పరిశ్రమలు పెట్టి ఎంతోమందిని నిరాశ్రయులను చేసి వారి భూమిని తీసుకుని ఇప్పటికి పది సంవత్సరాలు అవుతున్న వారికి సరిగ్గా ఇండ్లు కట్టించలేని పరిస్థితి అలాగే భూములు కోల్పోయిన రైతులకు ఇంకా పరిహారం ఇంకా అందకపోవడం అలాగే వారికి ఇస్తానన్న ఉద్యోగాలు ఇంకా నియామక పత్రాలు ఇవ్వకపోవడం అలాగే వారి అభివృద్ధికి కేటాయించిన డబ్బులు దారి మల్లడం మనం చూస్తూ ఉన్నాం ఇప్పటికైనా వాటిపైన సరియైన విచారణ జరిపి ఈ నిర్వాసితుల పేరిట అభివృద్ధికి వాడాల్సిన నిధులను దేనికైనా మళ్లించి ఉంటే వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని లంబాడీల ఐక్యవేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రటరీ గుగులోత్ ప్రవీణ్ నాయక్ గారు, మండల కో-ఆర్డినేటర్ గుగులోత్ దేవేందర్ నాయక్, మండల ఇంఛార్జి దేవేందర్ నాయక్, జిల్లా విద్యార్థి విభాగం జిల్లా కో ఆర్డినేటర్ గుగులోత్ బాసు నాయక్, మండల జాయింట్ సెక్రెటరీ ధరావత్ రాజేష్ నాయక్ నాయక్, మండల స్టూడెంట్ వింగ్ కోఆర్డినేటర్ వెంకటేష్ నాయక్, గ్రామ స్టూడెంట్ వింగ్ కోఆర్డినేటర్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనపై కళా యాత్ర



### విస్తృతంగా పర్యటిస్తున్న జిల్లాలో సాంస్కృతిక సారధులు ప్రభుత్వ పథకాలను ప్రజల్లో మరింత చేరువ చేస్తున్న కళాబృందాలు

బయ్యారం డిసెంబర్1 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోతెలంగాణ సాంస్కృతిక సారథులు,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వేత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథులు మూడు కళాబృందాలచే సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించామని వారన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు బయ్యారం మండల కేంద్రంలో కళాయాత్ర జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో చేపట్టిన ప్రజా మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు నూతన ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ప్రత్యేకమైన కార్యక్రమాలు ప్రభుత్వం రూపొందించడం జరిగింది. అందులో భాగంగానే " బండ వెంకన్న " కళా బృందంచే నవంబర్ 19 నుండి అక్టోబర్ 7 వరకు కొనసాగుతున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాయాత్రలు ముమ్మురంగా నిర్వహిస్తున్నారు.పల్లె పల్లెలో



అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలపై విద్య , వైద్యం,మూఢనమ్మకాలు పచ్చదనం -స్వచ్ఛదనం, పరిసరాల పరిశుభ్రత తదితర విషయాలపై కూడా అవగాహన కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక సారధి (%ఝూ%) కళాకారులు ఆట పాటల ద్వారా నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కళాకారులు కొమిరె వెంకన్న,మిట్టగడుపుల భరత్,కందుకూరి అనిల్,వంగూరి శ్రీనివాస్,పోతురాజు అశ్విని,చెడుపాక కవిత,ఈసం సిందూజ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రెండవ నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే,కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ పోటీలు



### ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ డిసెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ పదవి డివిజన్ జక్రియఫంక్షన్ హాల్ లోరెండవనేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్ షిప్ - 2024 ను ముఖ్య అతిథులు గా పాల్గొని ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మార్షల్ ఆర్ట్స్ మనషి యొక్క ఆరోగ్య పరిస్థితి కి చాలా మెరుగైన క్రీడా అని ఆయన అన్నారు. స్వీయ సంరక్షణలో మార్షల్ ఆర్ట్స్ (కరాటే,కుంగ్ ఫు)చాలా దోహదపడుతాయని యవ్వన దశ లో నుంచి మార్షల్ అలవాటు చేసుకోవడం చాలా అవసరం ఉందని మనిషి సొంతంగా నేర్చుకుని సంపాదించుకునే ఆస్తి మార్షల్ ఆర్ట్స్ అని అన్నారు.ఈ కార్యక్రమం లో తోట వెంకటేశ్వర్లు 10 వ డివిజన్ కార్పొరేటర్, కుమార్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పల్లం రమేష్, హరి సింగ్, డివిజన్ కార్యకర్తలు సతీష్,రాజు,జఫర్ పాషా,టోర్నమెంట్ చైర్మన్ బండారి సంతోష్, డైరెక్టర్ బండారి నరేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన మంత్రి సీతక్క కృషి





### -మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ప్రభుత్వం

### రూ.13.5 కోట్లతో ఆసుపత్రి నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు

### సీఎం, రేవంత్ రెడ్డి,మంత్రులు సీతక్క, దామోదర్ రాజనర్సింహకు పాలాభిషేకం చేసిన కొత్తగూడ,గంగారం కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొత్తగూడ, డిసెంబర్ 01 (మేజర్ న్యూస్ (సూర్య )తెలంగాణరాష్ట్ర పంచాయ తీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కృషితో రూ. 13.5 కోట్లతో కొత్తగూడ, గంగారం మండలాల్లో కొత్తగూడ కు ఆస్పత్రి మంజూరు చేయ గా ఉమ్మడి మండల ప్రజలు మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మంత్రి సీతక్కకు పాలాభిషేకం చేసి తమ ఆనందం వ్యక్తం చేశారు.మంత్రి సీతక్క కృషితో మండల కలలు నెరవేరడంతో ఉమ్మడి మండల ప్రజలు మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల అధ్య క్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు మండలాలలోని జిల్లా నాయకులు , మండల సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ,అనుబంధ సంఘాల అధ్యక్షులు , నాయకులు , మాజీ సర్పంచులు , సహకార సంఘం చైర్మన్, మాజీ చైర్మన్లు , సింగిల్ విండో డైరెక్టర్లు , యువజన నాయకులు , గ్రామ కమిటీ అధ్యక్షులు ,నాయకులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు , ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ మన అందరి బాధ్యత



కొత్తగూడ, డిసెంబర్ 01 (మేజర్ న్యూస్ (సూర్య )అటవీ సంరక్షణ అందరి బాధ్యత అని డిప్యూటీ రేంజ్ ఆపిసర్, సెక్షన్ ఆపిసర్ కరుణ, రాజేష్ లు అన్నారు. ఆదివారం మండలం లోని చెరువు ముందు తండా, బోత్తావని గూడెం, రంగప్ప గూడెం గ్రామలల్లో అటవీ, వన్యాప్రాణుల సంరక్షణ లతో పాటు అటవీలో నిప్పు నియంత్రణ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిఆర్ఓ కరుణ, ఎఫ్ఎస్ఓ రాజేష్ లు మాట్లాడుతూ. అటవీ జీవనంలో భాగం కాబట్టి కాపాడుకోవాల్సిన బాధ్యతను అందరు తీసుకోవాలని కోరారు. భావితరాలకు భవిష్యత్ అందించడానికి అటవీ సంపద ఎంతో దొహదం చేస్తాయని తెలిపారు. మానవాళికి మూలం అయినా అటవీనీ నిప్పు కు అహుతి చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బిట్ ఆఫిసర్లు రాకేష్, నరేష్, రాద, రమేష్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

### చిత్తశుద్ధితో అందరి మన్ననలను పొందారు

### పదవీ విరమణ పొందిన కుమారస్వామికి సన్మానం

### ఈఇ సురేష్ బాబు



హసన్ పర్తి డిసెంబరు 1, మేజర్ న్యూస్ (సూర్య).చిత్త శుద్ధితో పనిచేసిన కుమారస్వామి అందరి ఆదరాభిమానాలతో పదవి విరమణ పొందడం అభినందనీయమని ఆర్ అండ్ బి ఈఇ సురేష్ బాబు అన్నారు. ఆదివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పదవి విరమణ పొందిన గోపరాజు కుమార్ స్వామిని అధికారులు, తోటి సిబ్బంది బంధువులు, మిత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. హసన్‌పర్తి మండల కేంద్రం 66 డివిజన్ కి చెందిన కుమారస్వామి ఆర్ అండ్ బి లో 37 సంవత్సరాలుగా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి డిజిల్ రోడ్ రోలర్ గా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. పదవి విరమణ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో మైళ్ళు రాళ్ళలో ఒకటని అన్నారు. అత్యంత నిజాయితీ, మంచి మనస్సు తో పనిచేసిన వారు పదవి విరమణ అనంతరం సుఖసంతోషాలతో గడుపుతారని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో పదవీ విరమణ పొందడం కీలక ఘట్టమని అన్నారు. డిఇ రాజా పాండ్యా మాట్లాడుతూ.. ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు పదవి విరమణ పొందిన కుమారస్వామి ఆశయాలను, ఆదర్శాలను, సేవలను ఆకళింపు చేసుకోవాలని పేర్కొన్నారు. కుమార స్వామి తన సర్వీసు కాలంలో అనేక అవార్డులు పొందడం, ఆయన చేసిన సేవలకు నిదర్శనమని కొనియాడారు. అనంతరం విరమణ పొందిన కుమారస్వామి మాట్లాడుతూ తన సర్వీస్ కాలంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ అండ్ బి ఏఇ జయశ్రీ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలందించాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్



తొర్రూరు డిసెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించి మన్ననలు పొందాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. తాజాగా డీఎస్సీ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా కొలువులు సాధించిన పలువురుని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని హరిపిరాల గ్రామంలో సత్కరించారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన మాచర్ల మమత, కోట తేజస్విని, వల్లపు స్రవంతి, గుండ్ల అనుష, కూరపాటి అనిత,పోతుకునూరి వినోద్ కుమార్, అనబత్తుల సందీప్, గుండ్ల మురళి లను శాలువాలతో సత్కరించి మెమెంటో బహుకరించారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాల్లో స్థిరపడే వారికి ఉపాధ్యాయ రంగమే కీలకమని తెలిపారు. సమాజం సన్మార్గంలో నడవడానికి ఈ రంగం దోహదపడుతుందన్నారు. పేద బిడ్డలకు ఉత్తమ విద్య అందించి వారిని అత్తమ్మ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం ప్రజలకు సేవ చేయడానికి ఒక వరమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు,జవాబుదారీగాఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు వల్లపు యాకందర్, నాయకులు గద్దల మధు, గద్దల వెంకటేష్, రావుల రణధీర్ రెడ్డి, బొంపల్లి రాము, చిన్న అబ్బయ్య, సారయ్య, కె.రమేష్, బుద్ధారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

## రైతులందరికీ రుణమాఫీ వెంటనే అమలుపరచాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ



బయ్యారం డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): రేషన్ కార్డులు రైతులకు రుణమాఫీ తదితర డిమాండ్లపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బయ్యారం మండలం గంధం పెల్లి కొత్తపేటలో ఆదివారము మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేయని రైతులందరికీ తక్షణమే రుణమాఫీ చేయాలని, రైతు భరోసా వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు మెరుగుమళ్ళ శంకర్ చల్ల కృష్ణ,రాముడు ,నిరంజన్ సైదులు ,పెనుగొండ వెంకటేశ్వర్లు మాచర్ల వెంకన్న, దేవరకొండ కృష్ణ తోటకూరి రామకృష్ణ, ద బ్బా శీను,దబ్బ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారులు, “కొత్త గూడ” “గంగారం”ఉమ్మడి మండలాల అభివృద్ధికి సహకరించాలి

## కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జసారయ్య



కొత్తగూడ డిసెంబర్ 01 (మేజర్ న్యూస్ (సూర్య )కొత్తగూడ. గంగారం మండ లాల్లోకాంగ్రెస్,పార్టీఆధ్వర్యంలో. ఏర్పాటు చేసిన మండల కేంద్రంలోవిలేకరులసమావేశంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ. గ్రామాల అభివృద్ధికి రోడ్లు నిధులుమంజూరు అయ్యాయని. మండల అభివృద్ధి కి అటవీ శాఖ శాఖ అధికారులు సహక రిస్తే రెండు మండలాలు అభివృద్ధి చెందుతాయని అభివృద్ధి కి సహకరించాలని అటవీశాఖఅధికారులను మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య వేడుకున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్



గూడూరు డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన ఆత్మీయుడు వాంకుడోత్ మోతిలాల్ నాయక్ అన్న ధారావత్ శ్రీనివాస్ మామ వాంకుడోత్ రాం జ్యోతి నాయక్ ఇటీవల మృతి చెందగా ఆదివారం రోజున జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మృతుని నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు నాయిని ధర్మారెడ్డి,మోతిలాల్, రామన్న నాయక్,రాంబాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్ కుట్టు పనిని మేరు సంఘాలకే ఇవ్వాలి






## మేరు కులస్తులను బిసి-డి నుంచి బీసీ ఏలోకి మార్చాలి

## వరంగల్ జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్ మేరు

వరంగల్, డిసెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య)మేరు సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం వరంగల్ ఎల్లంబజార్ లోని శ్రీరామ మేరు భజన మందిరం లో జిల్లా మేరు సంఘం అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు మాట్లాడుతూ మేరు కులస్తులు చాలా బీదరికం లో ఉన్నారని, తమ కులవృత్తి అయిన టైలర్ పని పై ఆధారపడి జీవిస్తున్నారని,ప్రభుత్వ పాఠశాల ల యూనిఫామ్ లను కుట్టు పనిని స్థానిక మేరు సంఘా ల ద్వారా మేరు కులస్తుల కే ఇవ్వాలని ప్రభుత్వాని కి విజ్ఞప్తి చేశారు. మేరు కులస్తులు టైలర్ పని లో కంటి సమస్యలు ఎదుర్కొంటున్నందున 50 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని, నిరుపేద మేరు కులస్తులకు ప్రభుత్వం జుకీ, పెద్ద మేకర్ కుట్టు మిషన్లు ఇవ్వాలని, మేరు కులాన్ని బీసీ డీ నుంచి బిసి ఎ లోకి మార్చాలని కోరారు. వరంగల్ లోని టెక్స్ టైల్ పార్కు లో మేరు కులస్తులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, మేరు టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, ప్రభుత్వం బ్యాంక్ ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, వరంగల్ జిల్లా లో మేరు భవనాల నిర్మాణాల కు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

**తదనంతరం మేరు కమిటీ ఎన్నిక:**

వరంగల్ జిల్లా మేరు సంఘం ముఖ్య సలహదారులు గా సంఘ రాజయ్య స్వామి, బోలకొండ రవితేజ,గట్ల నాగేశ్వర్ రావు, జిల్లా లీగల్ అడ్వైజర్ గా రాయబారపు భిక్షపతి ని నియమించారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా మేరు సంఘం ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్, నందగిరి రజినీకాంత్, పెండ్యాల శ్రీధర్, కార్యదర్శులు గట్ల కృష్ణ, సంఘ సంజీవ, రామగిరి యాదగిరి, అడప నరసింగరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కర్నె రవీందర్, రామగిరి గురునాథ్, సోమ శివకుమార్, వరంగల్ పట్టణ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఓడపల్లి వీరన్న, గూడూరు బాలాజీ, వరంగల్ మండల అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు సోమ మధుకర్, బోలకొండ కృష్ణ , మహిళా కోశాధికారి సోమ లక్ష్మి , వరంగల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొడిశెట్టి సుధాకర్,కర్నె వాసుదేవ్, ఓడపల్లి ప్రభాకర్, వోడపల్లి సర్వేశ్వర్, సోమ అశోక్, నోముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కెజిఎం సి శరీరధాత సంస్మరణ సభ,శరీర దానం పై అవగాహన



హనుమకొండ డిసెంబరు01, మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ కాకతీయ కాలనీ నివాసి కోక వీర రత్న మాల (92) మరణించ గా సమాజ హితం కోరి కుటుంబ సభ్యులు కుమారుడు ప్రసన్నకుమార్, కుమార్తె కృష్ణ వేణి సహకారం తో పార్థివ దేహాన్ని వైద్య, విద్య నిమిత్తం కేఎంసి కి మెడికల్ కాలేజ్ అనాటమీ సిబ్బందికి అప్పగించనైనది. ఆదివారం వారి ఇంటి యందు దశదిన కర్మకాండ కార్యక్రమం ల అనంతరం తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యం లో సంస్మరణ సభ నిర్వహించి, వైద్య కళాశాలకు దేహ దానం చేసి ,గొప్ప త్యాగం చేసిన కుటుంబ సభ్యుల కు శాలువాతో సత్కరించి అసోసియేషన్ ఇచ్చిన అభినందన పత్రం అందజేసి ప్రత్యేక ధన్యవాదములు, కృతజ్ఞతలు, తెలుపునైనది. దశదిన కార్యక్రమమునకు వచ్చిన బంధు మిత్రులందరికి, నేత్ర శరీర దానంపై అవగాహన కల్పించడం జరిగినది. మనమందరం కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని, మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేసి సమాజానికి తోడ్పడుదమని, అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. వివరాలకు 8790548706 సెల్ నెంబరు సంప్రదించాల్సిందిగా కోరినారు. ఈ కార్యక్రమం లో బంధుమిత్రులు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు .డి రాజమౌళి, సంయుక్త కార్యదర్శి మొహీనుద్దీన్, డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్, సలహాదారులు, కార్యవర్గ సభ్యులు జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ కృష్ణయ్య వర్ధంతి

## కృష్ణయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

## మోప రాష్ట్ర కార్యదర్శి రమేష్

నెల్లికుదురు డిసెంబర్1 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరులైనపోలీస్ కృష్ణయ్య 15 వర్ధంతినిఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ముదిరాజ్ సంఘ నాయకులు నిర్వహించిన ముదిరాజు సంఘంమండలఅధ్యక్షులుకుక్కల ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించినవర్ధంతికి ముఖ్య అతిధులుగ నేషనల్ఎస్టీకమిషన్ నెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్,స్థానికఎస్సై చిర్ర రమేష్ బాబు,బీజేవైఎం రాష్ట్ర నాయకులుగుగులోతుమదన్ లాల్ మెప రాష్ట్ర కార్యదర్శి తోటరమేష్ లుముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరులు కృష్ణయవర్ధంతిని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని, అదేవిధంగా ప్రతి జిల్లాలో కృష్ణయ్య విగ్రహంప్రతిష్టింపాలనిముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోముదిరాజ్ సంఘం నాయకులునారాయణ



మల్లయ్య,దుస్స యాకయ్య,రమేష్,సురేష్, బిజెపిజిల్లానల్లని పాపారావు,మండల నాయకులురాసయాకీ రెడ్డి,వివిధ కుల సంఘ నేతలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ అధ్యక్షునిగా బిజ్జాల అనిల్ కుమార్



తొర్రూర్ డిసెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు టీం సభ్యులు చేసిన విశిష్ట సేవలకు ఆదివారం వరంగల్ లో ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్కాన్ లో సూపర్ బెస్ట్ వాసవి క్లబ్ అధ్యక్షులు గా బిజ్జాల . అనిల్ కుమార్, వాసవి క్లబ్ టీం వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ సభ్యులు 101 ఏలో వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమం లో సామరామ్మూర్తి, రివూరి శ్రీనివాస్, వాసవిక్లబ్ కార్యదర్శి చోడవరపు రాము ధారం.మధు చత్రపతి యూత్ క్లబ్ అఖిల్ నిఖిల్ మరియు వాసవి క్లబ్ ప్రముఖులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు సైబర్ నేరాల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలి-ఎస్సై రమేష్ బాబు





నెల్లికుదురు డిసెంబర్ 1 మేజర్ న్యూస్(సూర్య) గ్రామాలలోని ప్రజలు మూఢనమ్మకాలను విశ్వసించకుండా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలనిఎస్సై సిహెచ్ రమేష్ బాబు అన్నారు.ఆదివారం మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలో పోలీసు కళా జాగృతి ఆధ్వర్యంలో ఎస్సై రమేష్ బాబు అధ్యక్షతన సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ సైబర్ నేరగాళు చేసేమోసాలకు గ్రామాలలోని ప్రజలు బలి అవుతున్నారని,స్మార్ట్ ఫోన్ల ద్వారాతెలియని యాప్ లనుఓకే చేయడంతో వారి ఎకౌంట్లో లోనిఅధిక మొత్తాలను కాజేస్తున్నారని,అదేవిధంగా యువతచదువు కారణంగా ఫోన్లను వాడుతూఆకతాయితనంతో బెట్టింగ్ గేమ్ లకు అలవాటుపడుతూఅనవసర వ్యసనాలకు బానిసలు అవుతున్నారనిఅన్నారు. యువత వ్యసనాలకు ,మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు వారి పట్లశ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పరిపాటివెంకటరెడ్డి,ఎస్సై వెంకట్ రెడ్డి,పోలీసు బృందం,కళాజాగృతి బృందం తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ సాధించడానికి రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వల్లే జరిగింది- మహమ్మద్ అంకుస్




కాజీపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుష్ కాజీపేట మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రాష్ట్ర విభజన చట్టం 2014లో చట్టంలో పొందుపరిచి ఏ ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో పనులు ప్రారంభించాలని చట్టం చేశారని, అదేవిధంగా 2009 సంవత్సరంలో ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో రైల్వే మంత్రి మమత బెనర్జీ ఆధ్వర్యంలో కాజీపేటకు రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ మంజూరు చేశారు. నాడు వరంగల్ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సిరిసిల్ల రాజయ్య మరియు ఆనాటి దేవాదాయ శాఖ మంత్రి చొరవతో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మడికొండ ఎండోమెంట్ భూమిలో 54 ఎకరాలు కేటాయిస్తూ 18 కోట్ల రూపాయలు విడుదల చేశారు. కానీ, శంకుస్థాపన చేసే క్రమంలో తెలంగాణ రాష్ట్ర సాధన జరిగింది. తద్వారా వాయిదా పడ్డ శంకుస్థాపనను ఎన్నికలలో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి పది సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందంతో రైల్వే పరిశ్రమలను నిర్లక్ష్యం చేశారు. అప్పుడు పట్టించుకోని బి ఆర్ ఎస్ నాయకులు నేడు వాళ్ల ఉద్యమ ఫలితమే అని ప్రకటనలు చేసుకోవడం అనేది ముమ్మాటికి ప్రజలను తప్పుదోవ పట్టించడమే. ఇలాంటి గారడి రాజకీయాలను మానుకోవాలని ప్రాంతీయతత్వం, మతతత్వం, వర్గబేదాలను రెచ్చగొట్టే విధానాలు తో పదవులకు రావడం ప్రజలను తప్పుదోవ పట్టించడం టిఆర్ఎస్ పార్టీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. ఇలాంటి తప్పుడు ప్రకటనలను మానుకోవాలని టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, మాజీ చీఫ్ విప్ మరియు టిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి పైన శ్రద్ధతో చిత్తశుద్ధితో ప్రణాళిక బద్ధంగా స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కాజీపేట రైల్వే పరిశ్రమల అభివృద్ధి, ప్రాంత అభివృద్ధి పైన నియోజకవర్గ అభివృద్ధి పైన సుమారు సంవత్సర కాలంలో ఎన్నో సార్లు కలిసి చర్చించి వేలకోట్ల అభివృద్ధి పనులకు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తుంటే, అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేని టిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి పిచ్చి వాగుడు వాగుతూ వారి పార్టీ అధిష్టానం మెప్పు కోసమే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని అంకుష్ ఆరోపించారు. కాజీపేట బస్టాండ్ నిర్మించాలని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మరియు వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ రిపేర్ యూనిట్ మరియు రైల్వే ప్లాట్ఫార్మ్ పెంచాలని, బోడగుట్ట రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, ఫాతిమా నగర్ కాజీపేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయుటకు సహకరించాలని, కాజీపేట మెయిన్ రోడ్డు నుండి డీజిల్ కాలనీ వరకు ఫాతిమా బ్రిడ్జ్ వరకు రైల్వే స్థలంలో చిరు వ్యాపారులకు షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని కాజీపేట రైల్వే పరంగా నిర్లక్ష్యానికి గురైన అన్ని అంశాలను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పట్టుదలతో రైల్వే జీఎంను, డిఆర్ఎం ను పలుమార్లు కలిసి వినతి పత్రం సమర్పించి గతంలో పిసిసి అధ్యక్షులుగా ఉన్న ఆనాటి పార్లమెంట్ సభ్యులు, నేటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి దృష్టికి ఎన్నోసార్లు తీసుకువెళ్లడం జరిగిందని తెలియజేశారు. పది సంవత్సరాలు ప్రభుత్వంలో ఉండి పట్టించుకోని నాయకులు 10 నెలల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జీర్ణించుకోలేక ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలను చేస్తున్నారని 130 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ ద్వారానే దేశంలో బడుగు బలహీన వర్గాలకు దళితులకు మైనార్టీలకు వెనుకబడ్డ అందరికీ న్యాయం జరుగుతుందని సెక్యులర్ విధానాలతో మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఎన్ని ఆటంకాలు ఎదురైన సెక్యులర్ విధానాలను మరువబోదని అంకుస్ తెలియజేశారు. కాజీపేటలో అన్ని రాజకీయ పార్టీలు ఏకమై ఉద్యమం చేస్తున్న సందర్భంలో అలనాడు ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉండి, చీఫ్ విప్ గా ఉండి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేసి నేడు సన్మానాల పేరుతో జిమ్మిక్కులు చేయడం విడ్డూరంగా ఉందని, ఆశ్చర్యమేస్తుందని అంకుస్ అన్నారు. కాజీపేట పట్టణ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసి ఉద్యమకారునిగా చెప్పుకుంటూ కనీసం కాజీపేట బస్టాండ్ నిర్మించాలని ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన తరువాత వారి వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, చీఫ్ విప్ గా ఉండి ఒక్కరోజు కూడా కాజీపేట బస్టాండ్ కోసం మాట్లాడకపోవడం ప్రజలు మర్చిపోలేదని కేవలం ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో ఉద్యమకారునిగా మన ముందుకు వచ్చి రెచ్చగొట్టే విధానాలతో రాజకీయాలు చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్యను అని ఎద్దేవా చేస్తూ, కేవలం కెసిఆర్, కేటీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్ మెప్పు కోసమే లోకల్ టిఆర్ఎస్ నాయకులు ఇలాంటి అబద్ధాల ప్రకటనలు చేస్తున్నారని అవి మానుకోవాలని అంకుస్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుస్ తో పాటు 63 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి విజయ శ్రీ రజాలి, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల ఉపేందర్, శ్రీమతి తమ్మడి మధు మానస, ఇప్ప శ్రీకాంత్, క్రాంతి భరత్, అలీం, బబ్లు, ఇమ్రాన్, మహమ్మద్ అబ్దుల్ షబ్బీర్ (తబు), లక్ష్మణ్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా నగర్ లోని ఫాతిమా చర్చ్ ఫాదర్ వరంగల్ క్యాథలిక్ పీఠాధిపతులు డాక్టర్ కుడుముల బాల ను కలిసిన తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ

కాజీపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) నవంబర్ 24వ తేదీ నుండి తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా కాజీపేటలో నెలకొల్పుతున్న వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ మరియు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఉండాలని!ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ఎలాంటి ఆటంకాలు జరగకుండా పనులు పూర్తి కావాలన్న ఆకాంక్షతో నవంబర్ 24వ తేదీన మడికొండ శ్రీ సీతారామ స్వామి మరియు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో రుద్రాభిషేకం, హోమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా నవంబర్ 27వ తేదీ ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి చీర సారె అందించి, పూజలు నిర్వహించడం జరిగింది. డిసెంబర్ 1వ తేదీన కాజీపేట ఫాతిమా నగర్ లో గల వరంగల్ కాథోలిక్ పీఠాధిపతులు డా,, శ్రీ ఉడుముల బాల బిషప్ ని బృందం వారు బిషప్ సెక్రెటరీ ఫాదర్ అను కిరణ్ సమక్షంలో వారిని కలిసి మన కాజీపేట జంక్షన్ లో చేపడుతున్నటువంటి రైల్వే వ్యాగిన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు జరుగుతున్నాయి అన్న విషయాన్ని వారికి తెలియజేస్తూ... ఈ పరిశ్రమల పనులకు ఎలాంటి ఆటంకాలు రాకుండా ఉండాలని సకలానికి పనులు పూర్తి కావాలని, పరిశ్రమలు పూర్తయిన తర్వాత ఎక్కువగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కలగాలని, ఆ ఏసు ప్రభువుకు ప్రార్థన చేయగలరని కోరడం జరిగింది, అదేవిధంగా రాబోయే రోజులలో కాజీపేట రైల్వే టౌన్ స్టేషన్ అభివృద్ధి కోసం రైల్వే శాఖ గాబ్రెల్ హై స్కూల్ గ్రౌండ్ ను రైల్వే శాఖ మీతో సంప్రదింపులు చేస్తే మీ వంతుగా ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ప్రాంత ప్రజల సౌకర్యాల కోసం మీరు సహనుకూలంగా స్పందించాలని రైల్వే జేఏసీ బృందం వేడుకోవడం జరిగింది. అందుకు డా,, ఉడుముల బాల బిషప్ సహానుకూలంగా స్పందిస్తూ... ఈ ప్రాంత అభివృద్ధి కోసం, ప్రజా క్షేమం



కోసం, మా సంస్థలు ఎప్పుడు సేవలు అందిస్తాయని తెలియజేస్తూ... జేఏసీ బృందం వారిని ఆశీర్వదిస్తూ... రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ప్రభువు దీవెనలు ఉంటాయని, కొద్దీ నిమిషాలు ప్రార్థనలు నిర్వహించి, జేఏసీ సభ్యులకు తేనేరు విందు కల్పించి, ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ %జీూజ% కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు, వైస్ చైర్మన్లు గుర్రపు సుధాకర్ రావు, వడ్నాల నగేష్, వి. రవీందర్, దేవదాసు, కె. బాబురాజు, నాగపురి రాజయ్య, కన్వీనర్లు జి. భాస్కర్, పి. రమేష్, ఎమ్. మహేష్, బిజ్జ శివ, ఎస్. లక్ష్మీనారాయణ, టోనీ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు.

### విజేతలకు బహుమతులు అందజేత

### ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం,డిసెంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి "ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల" సందర్భంగా తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆదివారం విద్యార్థులకు రెన్యూవబుల్ ఎనర్జీ సోర్సెస్ లిపునరుద్ధరింప దగిన శక్తి వనరులులిఅనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ కు చెందిన ఎం.డి. అఫ్ర నిఖౌ త్ మొదటి స్థానం సాధించినట్లు,ఈ విద్యార్థిని ఈనెల 2వ, తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు, పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమ తులు,స్వీట్లు పంపిణీ చేసినట్లు ఎంఈఓ కాలేరు యాదగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య, మండల విద్యావనరుల కేంద్రం ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్, ఉపాధ్యాయులు లక్ష్మీకుమారి, సుష్మ, మోహన కృష్ణ, రామరాజు పాల్గొన్నారు.

### అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

### భర్త పైనే స్థానిక ప్రజల అనుమానం



కేసముద్రం, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య): అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మృతి చెందిన సంఘటన కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రోడ్డులో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కేసముద్రం స్టేషన్ లోని ఉప్పరపల్లి రోడ్డులో బత్తుల అనూష (30), వీరన్న దంపతులు నివాసం ఉంటున్నారు. తరచుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతూ ఉండేవని ఆరోపణలు వినవస్తున్నాయి.ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున తన భార్య ఆత్మహత్య చేసుకున్నదని వీరన్న ఇరుగుపొరుగు వారికి తెలియజేయగా వారువెళ్లి చూడగా మృతురాలు అనూష తమ ఇంటిలోని చేద బావికి ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ మురళీధర్ రాజ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.అయితే మృతదేహంపై అక్కడక్కడ గాయాలు ఉన్నాయని, అనూషను తన భర్త వీరన్నే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ఉరి వేసుకున్నట్లుగా చిత్రీకరించాడని స్థానిక ప్రజలు, మృతురాలి బంధువులు ఆరోపిస్తూ గుసగుసలాడుకుంటున్నారు.అనూష ఆత్మహత్య చేసుకుందా..? లేదా హత్య చేయబడిందా..? అనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. మృతురాలికి ఒక కుమారుడు ఉన్నారు.

# ప్రజల మద్దతు ఎప్పటికీ బీఆర్ఎస్ పార్టీకే



మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య:రాష్ట్ర ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే అని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్, రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 49వ డివిజన్ నాగేంద్రనగర్ కు చెందిన 200 మంది బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు కంది యాదగిరి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా మాజీ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పేదల పక్షాన పోరాడేది కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. స్థానికంగా ఉన్న ప్రజల కోసం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించామని, రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామని వివరించారు.గుడిసెల్లో నివసిస్తున్న వారికి కరెంట్ కనెక్షన్లు ఇప్పించడం జరిగిందని తెలిపారు.పేదల గుడిసెల జోలికి వస్తే ఊరుకోమని వాళ్లకి అండగా నేను, బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆయన అన్నారు.గతంలో పేదలకు మేం పట్టాలు ఇస్తే ఇప్పుడు కాంగ్రెస్ నోటీసులు ఇస్తుందని అన్నారు. మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలో కి వచ్చింది నేడు కాంగ్రెస్ పై బీజేపీపై వ్యతిరేకతతో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్‌లో చేరికలు మొదలయ్యాయని తెలిపారు.కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, సంజీవ, రాజయ్య, కుమార్, యాదగిరి, కోటేశ్వరరావు, విజయ్, పార్టీ చేరిన వారిలో కంది జ్యోతి, గుర్రాల రజిత, శ్యామల, కాంతమ్మ, రాజేష్, చింటు, సునిత, సుగుణ, ప్రవీణ్, సిద్ధు, కిరణ్, ఉమేష్, రాజేష్, శ్రీనివాస్, యాదగిరి, రమేష్, స్వామి, తిరుపతి, భిక్షపతి, శేఖర్, రాజు, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుడు పోలీస్ క్రిష్ణయ్యకు నివాళులర్పించిన మాజీ చీఫ్ విప్



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ మలిదశ ఉద్యమ అమర వీరుడు పోలీస్ క్రిష్ణయ్య కు మాజీ చీఫ్ విప్ , బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ నివాళులు అర్పించారు. హనుమకొండ అదాలత్ అమరవీరుల స్తూపం వద్ద పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ సమాజం ఎప్పుడు రుణపడి ఉంటుందని అన్నారు. కృష్ణయ్య కుటుంబానికి బిఆర్ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, రామ్మూర్తి, డివిజన్ అధ్యక్షులు కనకరాజ్, కోటేశ్వర్ రావు, నాయకులు శ్రీధర్, మల్లేశం కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## అరవై లక్షల మంది బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకి ఆప్తుడు శ్రీనివాసరెడ్డి మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



అరవై లక్షల మంది బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకి ఆప్తుడు శ్రీనివాసరెడ్డి అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున శ్రీనివాస్ రెడ్డి కి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ సభాపక్ష నేత, ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి , మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెన్నంటి నడిచి, పార్టీకి సుదీర్ఘ కాలం సేవలందించిన మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీకి ఆయన 20 ఏళ్ల పాటు సేవలందించినందుకు పార్టీ ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు. తొలి, మలిదశ ఉద్యమకారుడని, ప్రభుత్వ ఉద్యోగిగా, తెలంగాణ భవన్ ఇన్చార్జిగా, ఎమ్మెల్సీగా ఆయన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని కొనియాడారు.శ్రీనివాస్ రెడ్డి పార్టీకి సేవలందించడంలో తోడ్పడిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఓరుగల్లు బిడ్డగా శ్రీనివాస్ రెడ్డి ఉద్యమ వ్యాప్తికి, బీఆర్ఎస్ పార్టీకి ఎంతగానో తోడ్పాటునందించారని అన్నారు.ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతగా మెమోంటో అందించి, శాలువాతో సత్కరించి, పూలమాలవేసి కృతజ్ఞతలు తెలిపారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు.

# అంగరంగ వైభవంగా శివస్వామి పాదిల నరసింహారెడ్డి, ప్రేమలత దంపతుల షష్టిపూర్తి మహోత్సవం





కేసముద్రం,డిసెంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కేసముద్రం విలేజ్ కు చెందిన భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు పాదిల నరసింహా రెడ్డి తొమ్మిది మార్లు శివమాలధారణ చేసి ప్రస్తుతం సైతం శివస్వామిగా దీక్ష చేపట్టారు.శివస్వామి పాదిల నర్సింహా రెడ్డి, ప్రేమలత దంపతుల షష్ఠి పూర్తి పురస్కరించుకొని ఆదివారం ఆయన స్వగృహంలో బ్రాహ్మణోత్తములచే నరసింహారెడ్డి,ప్రేమలత దంపతుల చేతుల మీదుగా రుద్రాభిషేకం, గోమాత పూజ, లక్ష్మీ గణపతి, నవగ్రహ, సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం పాదిల నర్సింహా రెడ్డి, ప్రేమలత దంపతులు అయ్యప్ప స్వాములు , శివస్వాములు, సివిల్ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేయగా పాదిల నర్సింహా రెడ్డి, ప్రేమలత దంపతులు ఆయనను శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, మాధవపెద్ది శశివర్ధన్ రెడ్డి, బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా భాద్యులు ముల్లంగి ప్రతాప్,మహబూబాబాద్ మాజీ వైస్ ఎంపీపీ ఎల్డి మల్లయ్య, భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి, శివస్వామి గాంతి వెంకట్ రెడ్డి తో పాటు బంధు, మిత్రులు హాజరై శివ పూజలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# ఘనంగా బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థుల వేడుక

### అవార్డు అందుకున్న సెయింట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్




ధర్మసాగర్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థుల వేడుకలో పాల్గొన్న సెయింట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్లో ప్రొఫెసర్ డా ఆనంద రావు ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర 2024 బెస్ట్ అవుట్ గోయింగ్(పదవ తరగతి)విద్యార్థుల వేడుక లో రాష్ట్ర నలువైపుల నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థుల వేడుకలో ధర్మసాగర్ మండలంలోని కరుణాపురం గ్రామానికి చెందిన సెయింట్ ఆంథోనీ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. బెస్ట్ అవుట్ గోయింగ్ విద్యార్థి అవార్డును పాఠశాలకు చెందిన కొండోజు సాయి సాహితి, సింగపురం వరుణ్ అను విద్యార్థులు డా మునీష్ జిందాల్ ఫౌండర్ సీఈవో హవర్ రోబోటిక్స్ ,డా జోష్ణ రావు ఆల్ ఇండియా ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ తెలంగాణా ప్రెసిడెంట్ చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను పాఠశాల చైర్మన్ రాజారపు ప్రతాప్, కరస్పాండెంట్ ప్రభుదేవ్ అభినందించారు. కార్యక్రమంలో సెయింట్ ఆంథోనీ పాఠశాల ప్రిన్సిపాల్ వేల్పుల అశోక్ , వైస్ ప్రిన్సిపాల్ చాడ రాధిక రెడ్డి, అడ్మిన్ ఇన్చార్జి రేసు మధు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల పాఠశాలల చైర్మన్లు,ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్ గా కొమ్ము రాజేందర్



కేసముద్రం, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య):డిసెంబర్ 3నుండి 8 వరకు అస్సాం రాష్ట్రంలోని గౌహతి నగరంలోని సార్ జాయ్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగబోయె యోనెక్స్ సన్ రైజ్ గౌహతి మాస్టర్స్ బ్యాడ్మింటన్ (అంతర్జాతీయ) పోటీలకు కేసముద్రం స్టేషన్ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్ గా ఎంపికయ్యాడని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా. ఎస్ . రమేష్ కుమార్, డా. పి రమేష్ రెడ్డిలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కొమ్ము రాజేందర్ గతంలో అనేక జాతీయ, అంతర్జాతీయ బ్యాడ్మింటన్పోటీలతో పాటు ఓలంపిక్స్ లో సైతం న్యాయనిర్ణేతగా వ్యవహరించారాని తెలిపారు. ఎంపికైన రాజేందర్ ను మహబూబాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డా.ఎం. జితేందర్ రెడ్డి తో పాటు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. మోహనరావు, డి. నాగకిషన్,శ్యాం కుమార్, శ్రీధర్, కిషోర్, ప్రసాద్,శ్రీనివాసరెడ్డి,శంకర్, మురళి,పాఠశాల హెచ్ఎం బందెల రాజు,ఉపాధ్యాయ బృందం అభినందించారు.